1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | ఆగస్టు 05. 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే వీరేశంకు వినతి



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో ఉన్న సమస్యలు, పలు అభివృద్ధి పనుల గురించి వార్డ్ కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు అందజేశారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్ మాట్లాడారు. వార్డులో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిల సహకారంతో పరిష్కరించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకన్న, గూడ శ్రీకాంత్, ఈసం రాజు, కమ్మరి రవి, ముద్దగోని బిక్షం, కాచం జగదీష్, మంచాల ఎల్లయ్య, రూపాన్ని బిక్షం, ఇమ్మడి వేనయ్య, మంచాల యాదగిరి, మునుకుంట్ల సోనీ పాల్గొన్నారు.

రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వజీరాబాద్, ముల్కలకాల్వల నుంచి నీటిని విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఇటీవల రైతులకు రుణమాఫీ చేసి వారి జీవితాల్లో వెలుగులు నిం పిందన్నారు. ఈ ఏడాది వ రుణుడు కరుణించి రైతు ల కు సకాలంలో నీరు అ ందడం చాలా ఆ నందంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు పక్షాన నిలబడి వారికి అండగా ఉం టుందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు మామిళ్లగూడెం మాజీ సర్పంచ్ పనస కాశమ్మ మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు కతాలగూడెంలో అనారోగ్యంతో మరణించిన మాజీ సర్పంచి పనస కాశమ్మ పార్థివ దేహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ



నల్లగొండ పట్టణంలో విలీనం కాకముందు మామిళ్లగూడెం గ్రామపంచాయతీ సర్పంచిగా ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. గ్రామాభివృద్ధి కోసం, ఇల్లు లేని నిరుపేదల కోసం నంద్యాల నరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మామిల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం ద్వారా భూమి కొనుగోలు చేయించి పేదలకు ఇల్లు ఇప్పించడంలో ప్రధాన పాత్ర పోషించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, శాఖ కార్యదర్శి పనస చంద్రయ్య, శాఖ సభ్యులు దండెంపల్లి యాదయ్య, మారయ్య పల్లె నగేష్, గుండె కవిత, కాశమ్మ, కుమారులు పనస యాదయ్య, దేవేందర్, పజ్జూరి పెంటయ్య, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

దమ్ముంటే నువ్వొచ్చి చేయి వెయ్యి..

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

'నల్లగొండ బీఆరెస్ పార్టీ ఆఫీస్‌ను కూల్చాలంటూ అధికారులను వేధించడం కాదు, దమ్ముంటే నువ్వే వచ్చి బీఆరెస్ పార్టీ ఆఫీస్ మీద చేయి వెయ్యి, నేను అక్కడే ఉంటా ఎట్లా కూలగొడుతావో ఏ విధంగా ఎదుర్కోవాలో నేను చూస్తా' అంటూ.. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డికి సవాల్ విసిరారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సహా ఏ పార్టీ ఆఫీస్ జోలికి వెళ్లలేదన్నారు. నల్లగొండ అభివృద్ధికి నిధులు తేలేని మంత్రి వెంకట్‌రెడ్డి బీఆరెస్ పార్టీ కార్యాలయాన్ని చూసి ఓర్వలేక కూల్చడమే పనిగా పెట్టుకున్నట్టున్నాడని దుయ్యబట్టారు. నిబంధనలు, అనుమతుల ప్రకారమే నల్గొండలో బీఆరెస్ పార్టీ కార్యాలయ నిర్మాణం జరిగిందని, అనుమతుల గూర్చి మాట్లాడితే హైద్రాబాద్‌లో గాంధీభవన్ తో సహా తెలంగాణలో అన్ని పార్టీల కార్యాలయాలు కూలే చ్చయాల్సిందేనన్నారు. అయినా తాము పర్మిషన్ కోసం గతంలోనే దం



ఖాస్తు చేశామని, ఫైళ్లను వెంకట్ రెడ్డి మాయం చేయించారని ఆరో పించారు. కాంగ్రెస్ పార్టీ అధి. కారంలోకి వచ్చాక కూడా టీఎస్ బీ పాస్లో సెక్షన్ 46 మేరకు 33శాతం ఫెనాల్టీ కింద కూడా చట్టపర అనుమతి కోసం నెలన్నర కింద దరఖాస్తు చేసుకున్నామన్నారు.నుడా చట్టం మేరకు అనుమతినివ్వాలని కోరామన్నారు. 15 రోజులలో నిబంధనల మేరకు అనుమతి ఇవ్వాల్సిన అవసరం ఉండగా.. మంత్రి వెంకట్ రెడ్డి కలెక్టర్, కమిషన్లపై ఒత్తిడి తెచ్చి అనుమతులు ఇవ్వకుండా అడ్డుకున్నారన్నారు. మళ్లీ ఇవ్వాళ మంత్రి వెంకట్ రెడ్డి ఈనెల 11న బీఆరెస్ ఆఫీస్ కూల్చమని చెప్పి అధికారులను ఒత్తిడి చేస్తున్నాడన్నారు. దీనిపై చట్టపరంగా పోరాడుతామన్నారు. తాను శాసనసభ్యునిగా రూ.1350 కోట్లతో చేపట్టిన పనులకే తను శిలాఫలకాలు వేస్తూ ఈ ఎనిమిది నెలలు నల్లగొండకు తెచ్చింది ఏమీ లేదని, చేతనయితే మంత్రిగా రెండువేల కోట్ల నిధులు తెచ్చి నల్లగొండ అభివృద్ధి చేయాలని సవాల్ చేశారు.

రైతు బాంధవుడు మంత్రి కోమటిరెడ్డి

- డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి అన్నారు. ఆదివారం పానగల్ ఉదయ సముద్రం నుంచి డి-39, 40 కాలువలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సొంత నిధులతో చేపట్టిన పూడికతీత పనులను మాజీ జెడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగూరి లక్ష్మయ్య, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 15 నెలల క్రితం వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డి-39, 40 కాలువలను ప్రారంభించాడని అన్నారు. ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాలువలో పూడికతో చివరి రైతులకు నీరు అందక ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిక్ రెడ్డి



ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో కాలువల పూడికతీత పనులను చేపట్టి రైతు బాంధవుడుగా నిల్చాడని కొనియాడారు. మాజీ జెడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగూరి లక్ష్మయ్య, నల్గొండ మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ లు మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందించేందుకు డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం చేపట్టాడని అన్నారు. రైతుల పక్షాన ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ముత్తినేని శ్యాంసుందర్, దొంతినేని నాగేశ్వరరావు, కోల్లు శ్రీనివాస్‌రెడ్డి, కిన్నెర అంజి, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, షబ్బీర్ బాబా, సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

చేనేత సమస్యలను పరిష్కరించాలని ధర్నా



నవతెలంగాణ-చండూరు

చేనేతల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ వర్కాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గట్టుపలలో చేనేత కార్మికులు, పద్మశాలీలు ఆదివారం చేనేత మహా ధర్నా చేపట్టారు. కార్మికులు ముందుగా చౌరస్తాకు చేరుకొని ప్లకార్డులు, ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు అలె భాస్కర్ రాజ్ మాట్లాడారు. 11 నెలలుగా త్రిఫ్ట్ ఫండ్ నిధులు రావడం లేదని, 8 నెలలుగా ఆగి చేనేత మిత్ర నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ , చేనేత సెల్ రాష్ట్ర కన్వీనర్ మచ్చా సుధాకర్ రావు, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ,చేనేత మాజీ రాష్ట్ర కో కన్వీనర్ మిర్యాల వెంకటేశం ,చేనేత సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్ ఎన్నం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

యానాల మల్లారెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-నకిరేకల్

రైతు కూలీ సంఘం వ్యవస్థాపకుడు, న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు యానాల మల్లారెడ్డి 22వ వర్థంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు బూరుగు సత్తయ్య, పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు సైదులు,జిల్లా నాయకులు పిట్టల అనిల్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోలె పవన్, పుట్ట సత్తయ్య పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేసినప్పుడే గుర్తింపు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అంకిత భావంతో పని చేసినప్పుడే గుర్తింపు వస్తుందని బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్నాల వెంకన్న యాదవ్ అన్నారు.యాదవ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో పదోన్నతి పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులుఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి, విద్యార్థుల మనసులో చోటు సంపాదించి, వారి మనసు చూరగొన్నప్పుడే వారికి నిజమైన గుర్తింపు అన్నారు.పదోన్నతి, పదవీ విరమణ పొందిన చిమట మదార్‌యాదవ్‌ను, పదోన్నతి పొందిన కొండ లింగయ్యయాదవ్, పసుల కాశీ యాదవ్,చిర్ర మల్లయ్య కుర్ర భిక్షం, దొడ్డేని సాయి బాబా,ఎల్లబోయిన నాగరాజు, చిమట సైదమ్మ గొట్టె నాగేంద్రలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పొదిల వెంకన్న పుట్టపాక



శ్రీనివాస్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, నియోజకవర్గ అధ్యక్షులు డొంకల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్ని బోయిన శ్రీనివాస్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కన్నబోయిన వెంకటేశ్వర్లు, చల్ల రవి, మెండె వెంకట్, కుర్ర ప్రసాద్, గంగుల భిక్షం, దారం నాగరాజు, దొంగరి సైదయ్య జంగా లక్ష్మణ్‌యాదవ్, బొడ్డు బంగారు, బొడ్డు పుల్లయ్య పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం- పచ్చదనం'ను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నేటి నుండి ఈనెల 9 వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్నిఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంపై ఆదివారం అయన ఆర్డీవోలు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ క మిషనర్లు, ఎంపిడివోలు, పంచాయతీరాజ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 5 నుండి 9 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించేందుకు ఇదివరకే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ పరిశుభ్రతలో భాగంగా మురికి కాలువలను శుభ్రం చేయాలని, మురికి కాలువలలో పూడిక తీయాలని, పిచ్చి మొక్కలు తొల గించాలని చెప్పారు. నేడు ప్రారంభించే ప్రారంభ కార్యక్రమానికి ఆయా నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాలలో పార్లమెంట్ సభ్యులు,శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం కూలీలు, యువత, విద్యార్థులు, ఆశ, అంగన్వాడిలు అందర్నీ భాగస్వాములు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం పై విస్తృత ప్రచారం కల్పించాలని, ఇందుకు మీడియాను సైతం భాగస్వామ్యం చేయాలని సూచించారు.కళాజాత ద్వారా ప్రజలకు ప్రచారం కల్పించాలన్నారు. 5 రోజులపాటు పూర్తి నిబద్ధతతో కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులు,వార్డ్ అధికారుల సేవలు తీసుకోవాలన్నారు. అన్ని స్థాయిలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు.

పేదలకు దూరమవుతున్న చదువులు

- నీరుగారుతున్న ఓపెన్ యూనివర్సిటీ లక్ష్యం
- సమయానికి రారు.. సమాచారం వెల్లడించరు
- కోఆర్డినేటర్ నిర్వాకంతో పరీక్ష రాకుండానే వెనుదిరిగిన విద్యార్థులు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ సెంటర్ కార్యాలయ లక్ష్యం రోజు రోజుకు దిగజారిపోతుంది. పేద, మధ్యతరగతితో పాటు ఎన్నో కారణాలతో మధ్యలోనే చదువు నిలిపివేసిన విద్యార్థులకు అండగా నిలవాల్సిన అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటీ, అందుకు విరుధంగా నడుస్తుంది. తరగతులను సక్రమంగా నిర్వహించకుండా, ప్రాక్టికల్స్‌ను చేయించకుండా కోఆర్డినేటర్ సెంటర్ కార్యాలయ సిబ్బంది ఇష్టారీతిగా ప్రవర్తిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నా. కార్యాలయాన్ని ఎరోజు కూడా సమయానికి తెరవరని, కోఆర్డినేటర్ అందుబాటులో ఉండరని, కావాల్సిన సమాచారం దొరకదని అందులో విద్యను అభ్యసించే విద్యార్థులు, అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ తీరుతో ఆదివారం ఓపెన్ యూనివర్సిటీ ప్రాక్టికల్ పరీక్షలు రాయకుండా వెనుతిరిగిన విద్యార్థుల పరిస్థితి ఇందుకు అద్దం పడుతుంది. వివరాల్లోకి వెళితే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం జియాలజీ ప్రాక్టికల్ పరీక్ష ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించాల్సి ఉంది. ప్రాక్టికల్ పరీక్ష కోసం నల్లగొండ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రం వద్దకు చేరుకున్నారు. కార్యాలయ సిబ్బంది మాత్రం 10:30 గంటల వరకు కనీసం కార్యాలయాల తలుపులు కూడా తెరవలేదు. దీంతో చేసేదేమీ లేక ప్రాక్టికల్ పరీక్ష రాయాల్సిన విద్యార్థులు రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయం బయటే ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. 10 :40 గంటల తర్వాత వచ్చిన కార్యాలయ సిబ్బంది విద్యార్థులను ప్రాక్టికల్ క్లాసులకు హాజరు కాలేదనే సాకుతో పరీక్ష రాయనివ్వకుండా బయటికి పంపించి వేశారు. దీంతో వారు సిబ్బందిని వేడుకున్నారు. తమ చేతుల్లో ఏమీ లేదని కోఆర్డినేటర్ ను సంప్రదించాలని తెలుపగా 11:30 గంటలకు వచ్చిన కోఆర్డినేటర్ ను విద్యార్థుల సంప్రదించగా ప్రాక్టికల్స్ పరీకకు హాజరుకానందు పరీక్షకు అనుమతించమని స్పష్టం చేశారు. దీంతో విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.

వారికి అలా..మాకే ఎందుకు అలా..?

దూర విద్య అంటేనే తరగతులను, సెలవు రోజుల్లో పెట్టాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ



మాత్రం వరుసగా వారం పాటు ప్రాక్టికల్ పరీక్షల తరగతులను నిర్వహించారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఏదో ఒక ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగాలు చేసుకునే తామంతా, పని దినాలలో తరగతులు నిర్వహిస్తే రావడానికి ఎలా వీలవుతుంది అని ప్రశ్నిస్తున్నారు. పని దినాలలో తరగతులు పెట్టడం వలనే తరగతులకు హాజరు కాలేకపోయామని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దూర ప్రాంతాల నుండి పరీక్ష కోసం ఇక్కడికి వచ్చామని తెలిపారు. మూడు సంవత్సరాల కోర్సు అయిపోయిందని, ప్రాక్టికల్ పరీక్షలు రాస్తే సర్టిఫికెట్ వస్తుందని పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వాలని ఎంత వేడుకున్న కోఆర్డినేటర్ ఒప్పుకోలేదని కన్నీటి పర్యంతమయ్యారు. తరగతులకు హాజరు కాకపోయినా శనివారం జరిగిన జువాలజీ ప్రాక్టికల్ పరీక్షకు అందరిని అనుమతించినప్పటికీ ఆదివారం నిర్వహించిన జియాలజీ ప్రాక్టికల్ పరీక్షకు ఎందుకు అనుమతించడం లేదో అర్థం కావడం లేదని, అందులో ఆంతర్యం ఏంటో చెప్పాలని వారి డిమాండ్ చేస్తున్నారు. తమను ఇలా వేధించడం సరికాదని ఆవేదన చెందారు. అంతేకాకుండా యూనివర్సిటీ పరిధిలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, దీనిపై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి యూనివర్సిటీ లక్ష్యం నీరుగారకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుతున్నారు. యూనివర్సిటీ లక్ష్యాలను నీరుగారుస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

స్పందించని కోఆర్డినేటర్ శ్రీనివాస్...

విషయంపై వివరణ కోరడానికి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ అంతటి శ్రీనివాస్‌ను ఫోన్లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. సుమారు 8 సార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు.

తల్లిదండ్రుల పట్టింపులేని తనం విద్యార్థుల పక్కదోవకు దోహదం

- చర్చ గోష్ఠిలో మేధావుల సూచన

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్,మంచిచెడులు గురించి పట్టింపు లేనితనంతో విద్యార్థులు పక్కదోవ పడుతున్నారని టీటీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, ప్రముఖ వైద్యులు జాడిరాజు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్‌నాయక్ అన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో జరిగిన విద్యాలయాల్లో 'విద్యార్థుల వింత పోకడలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కర్తవ్యం' అనే అంశంపై మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యారులు, తల్లిదండ్రులతోజరిగిన చర్చ గోష్ఠిలో వారు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల దృష్టి చదువుపై మాత్రమే వుండాలని ఇతర విషయాల్లో జోక్యం చేసుకుంటే భవిష్యత్ అంధకారం అవుతుందన్నారు. తల్లిదండ్రులను ఆశయాలను ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం విద్యార్థులు చేయాలన్నారు. ఫ్యాషన్ పేరుతో విద్యార్థులు వేసుకునే వేషధారణ, కట్టింగ్‌లు సమాజానికి ఏం సంకేతం ఇస్తుందో ఆలోచించుకోవాలని కోరారు. పిల్లలు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని



సూచించారు.విద్యార్థుల దృష్టి చదువుపై మాత్రమే వుండాలని ఉన్నత లక్ష్యంతో చదివితే భవిష్యత్ ఉన్న తంగా వుం టుందన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సూచనలు, సలహాలను పాటించాలని కోరారు. అనంతరం విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండటమని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే అట్లాస్, నిఘంటువులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమాన్ని బంజారా ఉద్యోగులసంఘం నాయకులు మక్లానాయక్ అధ్యక్షత వహించగా ప్రధానోపాధ్యాయులు గణేష్, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరిశ్యాం, ఎంఐఎం జిల్లా కార్యదర్శి పారూక్, టీడీపీ పట్టణఅధ్యక్షులు శ్రీనివాస్,యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి,శ్రీనివాస్‌రెడ్డి, సామాజిక వేత్త డాక్టర్ మునీర్,బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు కోలా సైదులు,,న్యాయవాది రాజశేఖర్,ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య,కళాకారుడు దారం మల్లేష్‌యాదవ్,ఎస్సీ ఉద్యోగులసంఘం నాయకులు చింత మధు, పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- సమస్యల పరిష్కారం పట్ల జిల్లా ప్రజల హర్షం
- అనాథకు, గుండె జబ్బు బాధితురాలికి భరోసా

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

ఆపదలో ఉన్నవారికి తానున్నాననే ధైర్యమివ్వడమే కాకుండా అండగా నిలుస్తున్నారు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. మంత్రి మరోసారి తన ఉదారతను చాటుకుని దానిని నిజం చేశారు. నల్గొండ జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనే నిమిత్తం జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఆయన తన క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న మున్సిపల్ పార్కులో ప్రజాదర్బార్ నిర్వహించారు.ప్రజల కష్టాలను తెలుసుకుని వాటిని తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఆదివారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా నల్గొండ జిల్లా దుప్పలపల్లికి చెందిన స్వాతి గుండెజబ్బుతో బాధపడుతున్నానని, తనకు సహాయం చేయాలని కోరగా



మంత్రి స్పందించి స్వాతి గుండె జబ్బును నయం చేసేందుకు ఆస్పత్రి ఖర్చులన్ని తానే భరిస్తానని తెలిపారు. అలాగే 10వ తరగతి చదివే సంతోషి రూప తల్లిదండ్రులు చనిపోయి అనాదగా మిగిలిపోగా పైచదువులు సైతం చదవలేనని మంత్రికి మొరపెట్టుకోగా ఆమె చదువుకు అయ్యే ఖర్చులన్ని తానే భరిస్తానని తెలిపారు. అనేక మంది వివిధ రకాల సమస్యలతో మంత్రికి వినతి పత్రాలు సమర్పించగా, సాధ్యమైనంతవరకు ఆదివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీని వాస్‌రెడ్డి, నల్లగొండ ఆర్డీవో రవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

పంది పిల్లను కరిచిచంపిన వీధికుక్కలు

నవతెలంగాణ-నాంపల్లి





వీధికుక్కలు సృష్టిస్తున్న బీభత్సం నానాటికి పెరిగిపోతుంది. మండల కేంద్రంలో ఆదివారం పోస్టాఫీస్ సమీపంలో సుమారు 10 వీధి కుక్కలు ఒక పందిపిల్లను వేటాడి వెంటాడి చంపడం చూసిన ప్రజలు భయా ందోళనకు గురయ్యారు.ఆ పంది పిల్ల స్థానంలో చిన్న పిల్లలు వృద్ధులు ఎవరు ఉన్నా పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంలో ఏ కాలనీలో చూసిన గుంపులు గుంపులుగా కుక్కలు కనిపిస్తున్నాయి. అధికారులు వెంటనే వీధికుక్కల బారి నుండి ప్రజలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బిరుదోజు యాదమ్మ: వీధి కుక్కల వల్ల రోడ్డుపైకి రావాలంటే భయంగా ఉంటుంది మేము చూస్తుండగానే పంది పిల్లను కుక్కలు కరిచి చీల్చి చంపడం జరిగింది. వదిలించే ప్రయత్నం చేసిన మా పైకి కరవడానికి రావడం జరిగింది. పంది పిల్ల స్థానంలో మనుషులు ఉంటే పరిస్థితి ఏంటి అని ఆలోచిస్తేనే భయం వేస్తుంది. మనుషులదైనా, మూగజీవాలైన ప్రాణమే అధికారులు వీధి కుక్కలను లేకుండా చర్యలు తీసుకోవాలి.

సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

నవతెలంగాన-చిట్యాల

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు బడ్జెట్లో సరిపడా నిధులను కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం ఎండి జహంగీర్ అధ్యక్షతన ఆదివారం చిట్యాలలోని శ్రీలక్ష్మీ గార్డెన్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం మూలంగా రైతాంగం పట్టణాలకు వలస పోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్బీసీ సొరంగం, బి వెల్లంల, ధర్మారెడ్డి పెళ్లి, పిల్లాయిపల్లి కాలువలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్ శ్రవణ్ కుమార్, సిపిఐ



మండల కార్యదర్శి ఎండి అక్బర్, గీత పని వాళ్ళ సంఘం జిల్లా కార్యదర్శి బొడిగ సైదులు, సిపిఐ మండల నాయకులు జిల్లా సత్యం, జిల్లా లక్ష్మణ్, ఎస్కే షరీఫ్,బోలుగూరు లింగయ్య,, బాలరాజు గుండాల సత్తయ్య, శేఖర్‌రెడ్డి బాల్రెడ్డి, రావుల వెంకన్న, రామలింగయ్య పాల్గొన్నారు.

అన్న ఆశయం నెరవేర్చిన తమ్ముడు



నవతెలంగాణ-గరిడేపల్లి

అదొక గ్రామీణ నేపథ్యం తల్లితండ్రులు ఇద్దరు వీధి వ్యాపారులు పెద్దకొడుకు 2018లో ప్రభుత్వ ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించే ముందు తమ్ముడితో ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని, ప్రజలకు సేవ చేయాలని కోరాడు. అప్పటి నుండి కష్టపడి చదివి ప్రథమ ప్రయత్నంలో ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగం సాధించాడొక తమ్ముడు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన జుట్టుకొండ వెంకటేశ్వర్లు జానకమ్మల చిన్న కుమారుడు జుట్టుకొండ శ్రీకాంత్ ఇటీవల విడుదల అయిన ఏఈఈ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఇరిగేషన్ శాఖలో ఉద్యోగం పొందాడు. కాగా శ్రీకాంత్ బిటెక్ జెఎన్టియు మంథనిలో సివిల్ ఇంజనీరింగ్ కోర్సులో, కీతవారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించారు.

పద్మనాభరెడ్డి సేవలు మరువలేనివి



నవతెలంగాణ-సూర్యాపేట

1958లో న్యాయవాద వృత్తిలోకి వచ్చిన పద్మనాభ రెడ్డి ఎంతోమంది నిరుపేదలకు చేసిన న్యాయ సహాయం మరువలేనిదని అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవేందర్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక కోర్టులో గల అసోసియేషన్‌లో బార్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో జరిగిన హైకోర్టు సీనియర్ న్యాయవాది పద్మనాభ రెడ్డి 11వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, తొగిటి. మురళి, పూర్వ ప్రభుత్వ సహాయ న్యాయవాది తళ్లమళ్ళ హస్సేన్, సీనియర్ న్యాయవాది గూడూరి శ్రీనివాస్, అసోసియేషన్ కోశాధికారి ధారావత్ వీరేష్ పాల్గొన్నారు.

రేషన్ కార్డులు రాక.. పరేషాన్



- దశాబ్దకాలంగా ఎదురు చూపులే
- సంక్షేమ పథకాల అమలుకు కీలకంగా మారిన రేషన్ కార్డులు
- అనేక కుటుంబాలు సంక్షేమ పథకాలకు దూరం
- ఉన్నపేర్లు తొలగిస్తున్నారు.. కొత్తవి ఇవ్వడం లేదు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తింపు కోసం ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటుంది. అలాంటి ఎంతో ప్రాధాన్యత ఉన్న రేషన్ కార్డుల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. దీని మూలంగా పేదలు అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. దీంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకాన్ని అయినా పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి. నేటికీ మండల వ్యాప్తంగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు కావొస్తున్నా.. ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డులు ఇవ్వలేదు. కుటుంబాల సంఖ్య పెరిగినప్పటికీ దానికి అనుగుణంగా రేషన్ కార్డుల సంఖ్య మాత్రం పెరగడం లేదు. పేదల రేషన్ కార్డుల కోసం మీ సేవ దరఖాస్తు చేసుకోవడం తప్ప చేసేది ఏమీ లేక అయ్యో రామా అంటూ కాలక్షేపం వెల్లదిస్తున్నారు. గడిచిన 8 నెలల్లో జిల్లా వ్యాప్తంగా అనేక మంది నూతనంగా వివాహం చేసుకున్నారు. అలాగే గతంలోనే పెళ్లిళ్లు చేసుకున్న వారికి పిల్లలు పుట్టి పెద్దవారు అవుతున్నా.. రేషన్ కార్డు నోచుకోని పరిస్థితి నెలకొంది. వేల సంఖ్యలో ఉమ్మడి కుటుంబం నుండి వేరుపడిన కుటుంబాలు ఉన్నాయి. కానీ వారికి నేటికి రేషన్ కార్డు లేవు. రేషన్ కార్డు కావాలని తహసిల్దార్ కార్యాలయం చుట్టూ మీ సేవ కేంద్రం చుట్టూ పేదలు చెప్పులు అరిగేలా తిరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం అందడం అర్హులకు అందడంలేదు.

పేర్లు తొలగిస్తున్నారు.. చేర్చడం లేదు

కొత్తగా రేషన్ కార్డుకు ఎవరైనా అప్లై చేసుకోవాలంటే వారు ముందస్తుగా తమ పేర్లను అంతకు ముందు ఉన్న కార్డులో నుంచి తొలగించుకోవాల్సి ఉంటుంది. దీంతో కొత్త రేషన్ కార్డు కావాలనుకునే నూతన దంపతులు తమ మునుపటి ఉమ్మడి కుటుంబ రేషన్ కార్డులో ఉన్న పేర్లను మీసేవాలో అప్లై చేసుకుంటే రెండు మూడు రోజుల్లోనే తొలగించబడుతున్నాయి. అత్యంత సులభంగా త్వరగా తొలగిస్తున్నారు కానీ పేర్లు యాడ్ చేయడం, లేదా కొత్త కార్డుల జారీ చేయడం మాత్రం జరగడం లేదు. దీంతో పాత కార్డులో ఉన్నా.. తమకు అంతో ఇంతో లబ్ది చేకూరేదని పేర్లు తొలగించుకున్న అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం..

రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందాలంటే దానికి రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటుంది. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలైన రేషన్ బియ్యం, ఆరోగ్యశ్రీ, పలు సబ్సిడీ స్కీములు, రైతు భరోసా, ఉపకార వేతనాలు, ఫ్యామిలీ సర్టిఫికెట్ తదితర ఎస్సీ, ఎస్టీ, బీసీ రుణాలు ప్రభుత్వం ప్రవేశపెట్టే ఆరు గ్యారెంటీలు ఇవి కాక ప్రభుత్వం ద్వారా లబ్ది పొంది అనేక అవసరాలకు రేషన్ కార్డును ప్రామాణికంగా ప్రభుత్వం తీసుకుంటుంది. పేదలకు ఎంతో అవసరమైన రేషన్ కార్డుల ప్రాధాన్యతను అర్థం చేసుకుని ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ ఇకనైనా రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రేషన్ కార్డు లేక సంక్షేమ పథకాలు కోల్పోతున్నా: ఎరుకల మహేష్, ఏపూరు



నాకు వివాహమై నాలుగు సంవత్సరాలు అవుతున్నా రేషన్ కార్డు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో రేషన్ బియ్యం రావడం లేదు. ఉచిత కరెంటు వర్తించడం లేదు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలంటే రేషన్ కార్డు లేకపోవడంతో దరఖాస్తు చేసుకునే దుస్థితి నెలకొని ఉన్నది. ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుకుంటున్నా.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి: వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది రేషన్ కార్డు లేక ప్రభుత్వ సంక్షేమపథకాలను కోల్పోతున్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా.. నేటికీ రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారు. కాబట్టి నూతన ప్రభుత్వం వెంటనే ఆలోచించి రేషన్ కార్డులు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలి.

రైతు భరోసాను విడుదల చేయాలి



- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను విడుదల చేసి రైతుల అకౌంట్‌లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.1,50,000 కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల దేశ రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. బడ్జెట్‌ను సవరించి వ్యవసాయ రంగానికి 25 శాతాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని, దేశ రైతాంగానికి ఉన్న అన్ని అప్పులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగుల మందులు, వ్యవసాయానికి డీజిల్ సబ్సిడీ ధరకే అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాడుతామని అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, కందాల శంకర్ రెడ్డి, జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, షేక్ సైదా, పందిరి సత్యనారాయణ రెడ్డి, దండ శ్రీనివాస్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూడు ఇసుక లారీల పట్టివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వం అనుమతులు లేకుండా లారీలకు నంబర్ ప్లేట్లు కనబడకుండా ఆంధ్రా నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను మండల పరిధిలోని చిమిర్యాల క్రాస్‌రోడ్డులో పట్టుకున్నట్లు గ్రామీణ ఎస్ఐ అనీల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లారీల డ్రైవర్లు షేక్ రసూల్, తాటి కొండల్ రావు, షేక్ మహ్మద్ రఫీలతో పాటు లారీ ఓనర్లు షేక్ అఫ్రోజ్, పూస పాటి సీతలపై కేసు నమోదు చేసి లారీలను సీజ్ చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను దొంగతనంగా అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పలువుర్ని పరామర్శించిన ఆర్డీఆర్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామ ఆవాసం దుబ్బగూడెంలో సంకరమద్ది నారాయణమ్మ, సంకరమద్ది మణెమ్మ, ఎదుళ్ళ వెంకటరెడ్డి, నారాయణ వీరమ్మల చిత్రపాటలకు పూలమాలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులు నారాయణ పాపిరెడ్డి, శేఖర్ రెడ్డి, ఏదుల కలమ్మ సంకరమద్ది కృష్ణారెడ్డి, సంకరమర్ది అమృతరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డిలను మాజీ మంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పరామర్శించారు. అంతకుముందు నారాయణగూడెం గ్రామానికి చెందిన నారాయణ రాఘవరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తూముల సురేష్ రావు, నారాయణ గూడెం గ్రామశాఖ అధ్యక్షుడు నారాయణ ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మండలి జ్యోతి పిచ్చయ్య, నాయకులు నారాయణ కృష్ణారెడ్డి, ఏపూరి నగేష్, సంకరమద్ది సుదీర్ రెడ్డి, దామోదర రెడ్డి, జగ్గారెడ్డి, లింగారెడ్డి, నర్సిరెడ్డి, ఉమారెడ్డి, గోపాల్, ప్రవీణ్, సందీప్ పాల్గొన్నారు.

జయశంకర్ జయంతిని విజయవంతం చేయాలి

- సమాజ చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు (చిన్ని)

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆవరణలో ఈనెల 6వ తేదీన సమాజ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎమ్మెస్ కళాశాలలో సమాజ చైతన్య వేదిక నూతన కార్యవర్గం ఎన్నికలో ఆయన పాల్గొని మాట్లాడారు. కో కన్వీనర్ గా బంగారు నాగమణి, సభ్యులుగా ఒక్క వంతుల నరసింహారావు, డిఎస్ స్వామి, పి గంగాధర్‌రావు, వి మట్టారెడ్డి, ఎస్ నర్సిరెడ్డి, వి అప్పిరెడ్డి, జూలూరు వీరభద్రం ,మల్లయ్యలు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, బడుగుల సాయిలు ,రాపర్తి రామ నరసయ్య, భిక్షం, విద్యావేత్తలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

తమ చిన్ననాటి మిత్రుడు 2001 పదవ తరగతి బ్యాచ్ జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిమ్మల యాగయ్య ఇటీవలే అకాల మరణం చెందాడు. ఆదివారం దీంతో చిన్ననాటి స్నేహితులంతా కలిసి కుటుంబానికి 25వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలోసైదులు వీరేష్ నాగరాజు గోవర్ధన్ వీరయ్య విజయ్ యోగి లింగయ్య మల్లేష్ రవి ఉన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

- నల్లగొండ బిషప్ కరణం ధమన్ కుమార్

నవతెలంగాణ-సూర్యాపేట

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా నూతన పీఠాధిపతి (బిషప్) కరణం ధమన్ కుమార్ పేర్కొన్నారు. సెయింట్ జాన్ మేరీస్ మరియా వియాన్ని గురుపూజోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్‌సిఎం చర్చిలో జరిగిన దివ్యభలి పూజలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు నూతన ఉమ్మడి నల్లగొండ జిల్లా పీఠాధిపతిగా బాధ్యతలు చేపట్టాక మొదటిసారి సూర్యాపేటకు వచ్చిన సందర్భంగా క్రైస్తవ సోదరులు సూర్యాపేట విచారణ ఫాదర్ పసల మరియన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ లు అరుళప్ప రెడ్డి, జోజిరెడ్డి, నిర్మల చర్చ్ కౌన్సిల్ సభ్యులు మర్రి రెడ్డి, అజయ్, బాలస్వామి, ఏసుదాస్, శ్యామ్, బాలయ్య, బాలరాజ్, విశ్వాసులు గండూరి ప్రకాష్, అమర్, కొండ స్లీవరాజ్, పల్ల పరమేష్, సెయింట్ ఆన్స్ సిస్టర్స్, నిర్మల సిస్టర్స్ పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ రహదారులకు మహర్దశ

- రూ.232 కోట్లతో రహదారులు విస్తరణతో పాటు హై లెవల్ బ్రిడ్జీల నిర్మాణాలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-హుజూర్ నగర్‌టౌన్

హుజూర్నగర్, కోదాడ ఆర్ అండ్ బీ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో మహర్దశ పట్టినట్లయింది. ఆయా రహదారుల నిర్మాణానికి గాను ప్రభుత్వం రూ.232 కోట్లు మంజూరు చేసినట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరుసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో వివరాలు తెలిపారు. కోదాడ పట్టణంలో విస్తరించిన పూర్వ జాతీయ రహదారి విస్తరణతో పాటు బలోపేతం చేసేందుకు రూ.18 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. హుజూర్ నగర్ నుండి మట్టపల్లి వరకు గల రహదారిని 7 మీటర్ల నుండి 10 మీటర్లకు విస్తరణ చేపట్టి జాతీయ రహదారులతో సరి సమానంగా రహదారి నిర్మాణం, హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో హైలెవల్ బ్రిడ్జీలకురూ 35.9 కోట్లు, మఠంపల్లి-జాన్ పహాడ్ మార్గం మధ్యలో వరదాపురం, రాఘావపురం వద్ద బ్రిడ్జీల నిర్మాణాలకు రెండింటికిరూ.17.50 కోట్లు, అమరవరం-అలింగాపురం మార్గం మధ్యలో చెన్నాయిపాలెం ఊరి చివరన బ్రిడ్జి నిర్మాణానికి రూ.11.50 కోట్లు, కీతవారిగూడెం-వెల్దండ మార్గం మధ్యలో తాళ్ల మల్కాపురం వద్ద బ్రిడ్జి నిర్మాణానికిరూ రూ.6.90 కోట్లు మంజూరు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన (జీ.ఓ నెంబర్ 666)లో మంజూరీ అయిన నిధులతో నిర్మించ తలపెట్టిన రహదారుల విస్తరణ, హై-లెవల్ బ్రిడ్జిల నిర్మాణాల వివరాలు వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని అమరవరం-అలింగాపురం మార్గం మధ్యలోని చెన్నాయిపాలెం వద్ద నిర్మించ తలపెట్టిన హై-లెవల్ బ్రిడ్జికి 11.50 కోట్లు, కాగా.తాజాగా విడుదల అయిన రూ. 232 కోట్ల మొత్తంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గానికి రూ.150.90 కోట్లను మంజూరు చేయించారు. పి.ఆర్ సిమెంట్ ఫ్యాక్టరీ నుండీ కిష్టాపురం క్రాస్ రోడ్ వరకు ఉన్న పది కిలోమీటర్ల రహదారిని డబుల్ రోడ్‌గా విస్తరించేందుకు రూ.15 కోట్లు, మేళ్లచెరువు నుండి చౌటపల్లి రోడ్డు నిర్మాణానికి రూ.10 కోట్లు, మేళ్లచెరువు మండల కేంద్రం నుండి చింత్రియాల వరకు రహదారి విస్తరణ పనులకు రూ.10 కోట్లు మంజూరు చేయించారు. రెడ్లకుంట రహదారిని సుమారు 8.4 మీటర్ల విస్తరణకు గాను రూ 20 కోట్లు, ఆకుపాముల-రత్నవరం 7.5 కిలో మీటర్లకు గానురూ.16 కోట్లు, పిడబ్ల్యుడి అధీనంలోని కూచిపూడిలో 5.2 కిలోమీటర్లకు రూ.12 కోట్లు, అదే కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు నుండి జెర్రిపోతులగూడెం వరకు 3 కిలోమీటర్లకు రూ.8 కోట్లు, తొగార్రాయి నుండి శీతల తండా వరకు జరిగే రహదారుల పునర్ వ్యవస్థీకరణ పనులకురూ. 8 కోట్లు మొత్తం కోదాడ నియోజకవర్గానికి కోదాడ పట్టణంలోనీ పూర్వ జాతీయ రహదారి విస్తరణ తో కలుపుకుని మొత్తం రూ82 కోట్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీ.వో విడుదల చేసింది. ముందెన్నడూ లేని రీతిలోఇంత పెద్ద మొత్తంలో ఏక కాలంలో 232.90 కోట్లు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్ కుమారెడ్డి , కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ రెండు నియోజకవర్గాలపై కెప్టెన్ దంపతుల అభివృద్ధి మార్క్ అంటే ఇదీ అనీ,మరో మారు రుజువు చేసుకున్నారు. అధికారలోకి వచ్చిందే తడవుగా అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని అటు కోదాడ ఇటు హుజుర్నగర్ నియోజకవర్గాల ప్రజలు అభినందిస్తున్నారు.

మనస్సుకు తీయని బంధం స్నేహం



- పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆపదలో తోడుగా ఉండి, ఆనందంలో భాగస్వామయ్యే స్నేహితుల బంధం మనసుకు తీయనిదని దానిని ప్రతి ఒక్కరూ పదిలంగా ఉంచుకోవాలని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి అన్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పోస్టాఫీస్ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కేక్‌ను కట్ చేసి మాట్లాడారు. స్నేహితులు, జీవితంలో అత్యంత విలువైన బహుమతులలో ఒకటి అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం మన అందరికీ ఆనందకరమైన క్షణం అని తెలిపారు. స్నేహితుల దినోత్సవం మొదటిసారిగా 1958లో పారాగ్వేలో "అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం"గా ప్రకటించబడిందన్నారు. ఆ తరువాత ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవం విస్తరించి, స్నేహితుల ప్రాధాన్యతను గుర్తించడానికి ఒక ప్రత్యేక రోజుగా ఏర్పడిందని పేర్కొన్నారు. స్నేహితుల దినోత్సవం ఒక ప్రత్యేక రోజుగా మనకు గుర్తింపుగా నిలుస్తుందన్నారు. మన స్నేహితులతో బంధాలను మరింత బలపరచడానికి, వారికి మన ప్రేమను తెలియజేయడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. ఈ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మనం మన స్నేహితులను స్మరించుకుని, వారికి ధన్యవాదాలు చెప్పడానికి ఒక చిన్న ప్రయత్నం చేయవచ్చని చెబుతూ ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

అలాగే.. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అకాలంగా తమ నుంచి దూరమైన స్నేహితుని జ్ఞాపకార్థం తోటి స్నేహితులు అన్నదానం చేయడం అభినందనీయమని కొప్పుల వేనారెడ్డి అన్నారు. స్థానిక హెడ్ పోస్టాఫీసు ఎదుట ప్రధాన రహదారిపై 500ల మందికి నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

మిత్రుడు వివిఎల్ లేనిలోటు తీరనిది..

అందరివాడిగా పేరుగాంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రుడు వీర్లపాటి వెంకటేశ్వర్లు (వివిఎల్) లేని లోటు తీరనిదని పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా స్నేహితుల దినోత్సవం సందర్భంగా వివిఎల్ జ్ఞాపకార్థం స్నేహితులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహిమ్, పబ్లిక్ క్లబ్ సభ్యులు శనగాని రాంబాబు గౌడ్, ఆయూబ్ ఖాన్, కేసి మోహన్, కొక్కు సోమేశ్, మన్నెం మల్లేష్, రాజేందర్, బొడ్డు నాగయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

11న బోనాల పండుగ.. ముమ్మరంగా ఏర్పాట్లు



నవతెలంగాణ-సూర్యాపేట

ఆషాడ మాసం ముగిసిన వెంటనే జోరబడే శ్రావణ మాసంలో బోనాల పండుగ జరపడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణ టాకీస్ సమీపంలో గల ఊర ముత్యాలమ్మ దేవాలయంలో ఈనెల 11వ తేదీన ఆదివారం శ్రీ ఊర ముత్యాలమ్మ వారి బోనాల పండుగను జరుపనున్నారు. ఈ పండగ సందర్భంగా భూమి, పంట పొలాలు, పశువులు, చెరువుల చుట్టూ ప్రజలు చేరి ఆయా ప్రాంతాలలో పండగలు చేసుకుంటారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని కోరుకుంటూ బోనాల పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. కాగా ఎంతో ప్రసిద్ధి చెందిన కృష్ణ టాకీస్ వద్దగల ఊర ముత్యాలమ్మ దేవాలయానికి ప్రజలు అధిక సంఖ్యలో బోనాలతో వస్తారు. ఈ దేవాలయాన్ని గత కొన్ని సంవత్సరాల క్రితం కోలా వెంకటేశ్వర్లు అనే భక్తుడు పలువురు దాతల సహకారంతో దేవాలయాన్ని నూతనంగా విస్తరింప చేయడంతో భక్తుల రద్దీ పెరిగిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో ఈ ఆదివారం జరిగే ముత్యాలమ్మ తల్లి బోనాల పండగ సందర్భాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ వారు ఏర్పాట్లు చేస్తున్నారు. బోనాల పండుగ మూడు రోజులపాటు జరగనున్నది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల లవకుశ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటి సైదులు,కమిటీ సభ్యులు ఇండ్ల వెంకటలక్ష్మమ్మ సార గండ్ల రాములు, కోలా లక్ష్మణ్, బాదరా బోయిన జానయ్య,రంగయ్య, లింగయ్య కోలా నాగరాజు, యాట వెంకన్నసారగండ్ల సైదులు పాల్గొన్నారు.

కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులుగా రాంచంద్రారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం స్థానిక కిరణా ఫ్యాన్సీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కమిటీ నూతన అధ్యక్షులుగా వెన్న రాంచంద్రారెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా పాలవరపు నర్సింహ రావు, కోశాధికారి గా చల్లా విశ్వనాధం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా వెంపటి రమేష్ ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికల అధికారులుగా వెంపటి పురుషోత్తం, దాంగె సుభాష్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెన్న రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. కిరాణ ఫ్యాన్సీ వర్తకుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మిగిలిన కమిటీని త్వరలోనే నియమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత కమిటీ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మినారాయణ, గౌరవ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, వ్యాపారులు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా శేఖర్

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ పేట అధ్యక్షులుగా కొక్కు శేఖర్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక జీవివి ఫంక్షన్హాల్లో నిర్వహించిన పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో పట్టణానికి చెందిన ఫోటో గ్రాఫర్లు ఓరుగంటి రామ్మూర్తి, కొక్కు శేఖర్‌లు రెండు ప్యానల్లుగా పోటీ పడ్డారు. మొత్తం 230 ఓట్లు పోల్ కాగా ఓరుగంటి రామ్మూర్తి ప్యానల్‌కు 110, కొక్కుల శేఖర్ ప్యానల్‌కు 120 ఓట్లు పోల్ కావడంతో శేఖర్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా కొక్కుల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కూకుట్ల శంకర్, కోశాధికారిగా రాపర్తి మహేష్లు గెలుపొందినట్లు ఎన్నికల కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు. ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫర్ల సంఘం ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు కూకు లాలు, రాష్ట్ర కార్యదర్శి గునగంటి సురేష్, సిద్ధి శ్రీకాంత్, హరినాథ్, ప్రభాకర్రెడ్డి, సాయిరెడ్డి, కొచ్చర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మంత్రి ఉత్తమ్ పర్యటన

నవతెలంగాణ-హుజూర్ నగర్

ఆగస్టు 5, 6వ తేదీలలో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివిధ ప్రారంభోత్సవాలు సమీక్ష కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆగస్టు 5న 9 గంటలకు మఠంపల్లి మండలంలోని బక్క మంత్రల గూడెంవద్ద విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన, 10:30 గంటలకు కోదాడ మండలం గణపవరం వద్ద పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం, 2:00 గంటలకు కోదాడ కాశీనాథ్ ఫంక్షన్ హాల్‌లో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములపై అధికారులతో సమీక్ష సమావేశం, 4:00 గంటలకు కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని ఆర్ అండ్‌బీ పంచాయతీరాజ్ పనులపై సమీక్ష 5 గంటలకు కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గం డిఎంఎఫ్‌టి పనులపై సమీక్ష, విద్యుత్ అధికారులతో సమీక్ష జరపనున్నారు. 6న హుజూర్నగర్ పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద గల రెండువేల పడకల ఇండ్ల కాలనీ క్రిస్టియన్ స్మశాన వాటిక టౌన్ హాల్ మరియు స్టేడియం స్థల పరిశీలన ప్రభుత్వ డిగ్రీ కళాశాల 100 పడకల ఆసుపత్రి పరిశీలన కార్యక్రమం ఉంటుందని మంత్రి పిఆర్‌ఓ వెంకట్ రెడ్డి తెలియజేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | ఆగస్టు 05, 2024 | www.navatelangana.com

మాజీమంత్రి మోత్కుపల్లికి శుభాకాంక్షలు తెలిపిన జూకంటి ప్రవీణ్

నవతెలంగాణ-రాజపేట

ఎస్సీ ఉపకులాలను వర్గీకరించే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్‌కుమార్, చీర వెంకటయ్య ఆదివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మోత్కుపల్లినర్సింహులు చేసిన కృషి అమోఘమైందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉందన్నారు.



సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎమ్మెల్యే ,రాష్ట్ర ప్రభుత్వ విప్పు, బీర్ల ఐలయ్య ఆదివారం తన నివాసం వద్ద ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డుకు సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులు దొంతుల సత్తమ్మకు రూ. 22.500, దొంతుల ప్రశాంత్‌కు రూ.15.000, పల్లె అశోక్‌కు రూ.20వేలు, కూళ్ల జ్యోతికి రూ.24.500,వస్పరి నర్సయ్యకు రూ.60వేలు చెక్కులను 60.000, రూపాయల చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేట కాంగ్రెస్ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కూళ్ల నర్సింహులు, 6వవార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు పర్శ నరేష్, వినయ్, ప్రశాంత్ పాల్గొన్నారు.



రాబోయే స్థానికఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

రాబోయే స్థానిక ఎన్నికలల్లో కాంగ్రెస్‌దే విజయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆదివారం మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గెలిచిన వెంటనే ఈ ఊరుకు 20 లక్షల సీసీరోడ్లకు, గట్టుసింగారం రోడ్డుకు మొరం పోయుటకు మూడున్నర లక్షలు నిధులు మంజూరు చేసిన గ్రామ అభివృద్ధికి, ప్రజలకు ఆపదలో అందుబాటులో ఉంటానన్నారు. నాఊరు పక్కన ఊరు అభివృద్ధికి సహకరిస్తామన్నారు.నేనే గెలవకపోతే బిక్కేరువాగులో ఇసుకంతా లూటీచేసేవారేనని, ఈప్రాంతం ఎడారిగా మారేదని పంటలు వేసుకోలేని పరిస్థితి ఏర్పడేదని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే నన్ను ఆదరించి మీ గ్రామం నుండి మెజారిటీ ఇచ్చినందుకు గ్రామస్తులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల విజ్ఞప్తి మేరకు లక్ష్మీదేవికాల్వ నుండి గట్టుసింగారం రోడ్డుకు బీటీ చేయుటకు , సబ్బుగూడెం రోడ్డుకు కంకర, మర్లపాయరోడ్డు పార్మెషన్ , ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తి చేసేందుకు శ్మశానవాటిక వరకు సీసీరోడ్డు, గ్రామ పంచాయతీ కార్యాలయంకు అదనపు గదులు, గ్రంథాలయ నిర్మాణానికి, చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు నిర్మాణానికి హామీ ఇచ్చారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు నల్లమాద దేవయ్య కుటుంబానితో పాటు చౌళ్లరామారం గ్రామానికి చెందిన రాముకు అందజేశారు. తదనంతరం గ్రామానికి చెందిన బండి మహంకాళి, పనుమటి పెద్దరామనర్సమ్మ ఇటీవల మరణించగా మృతుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించి బాధితకుటుంబ సభ్యులకు రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. తొలుత గ్రామదేవతలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొని గజమాలతో ఘనంగా సన్మానించి ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్, సింగిల్‌విండో చైర్మెన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నిమ్మనగోటి జోజి, కాంగ్రెస్ గ్రామ నాయకులు దామెర్ల వీరయ్య, కన్నెబోయినగంగరాజు, బొమ్మగాని భద్రయ్య, అక్కనపల్లి నర్సయ్య, పొన్నాల భాస్కర్, మాద వెంకన్న, అక్కనపల్లి నాగరాజు, పొన్నాల వీరయ్య,పొన్నాల వెంకన్న, కంచుగట్ల వీరభద్రి, ఆకారపు వెంకన్న, నీలగిరి అంతయ్య, దామెర్లసైదులు, దామెర్ల పిచ్చయ్య, కన్నెబోయిన లింగమల్లు, ఆటో నర్సయ్య, పొన్నాల మహేష్, బాసాని చిరంజీవి, బొమ్మగాని రమేష్, అక్కనపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



కేరళ వరద బాధితులకు విరాళాలిచ్చి ఆదుకోవాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

కేరళ వరద బాధితులకు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ విరాళాలు అందించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎమ్‌డి.పాషా కోరారు.ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళలో కురిసిన భారీ వర్షాలతో కొండ చరియలు విరిగి పడి వందలాది మంది చనిపోయారని తెలిపారు. వేలాది మంది ప్రజలు నిర్వాసితులై ఇండ్లు పూర్తిగా నేలమట్టమై నిలువ నీడ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. బాధితులను ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరూ విరాళాలు అందించి దాతృత్వం చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహా, నాయకులు ఆకుల ధర్మయ్య, ఆదిమూలం నందీశ్వర్, ఎర్ర ఊషయ్య, కొండె శ్రీశైలం, తొర్పునూరి మల్లేశ్, బోయ యాదయ్య, యాట బాలరాజు, జక్కిడి రమణారెడ్డి పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో...



వలిగొండలో...

వలిగొండరూరల్: ప్రకృతి వైపరీత్యంతో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి మరణించిన 300 పైగా కుటుంబాలకు, గాయాలపాలై వైద్యాన్ని అందుకుంటున్న క్షతగాత్రులకు, నిరాశ్రయులకు అండగా నిలిచి ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం పులిగిల్ల గ్రామంలో కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిర్పంగి స్వామి మాట్లాడుతూ దేశంలో పర్యాటక ప్రాంతంగా ఉన్న కేరళను ప్రకృతి వైపరీత్యాలతో కురుస్తున్న అకాలవర్షం కారణంగా వయనాడ్ ప్రాంతంలోని ప్రజల జీవితాలను చిన్నభిన్నం చేసిందన్నారు. సుమారు 300 పైగా ప్రజలు ఇప్పటికే మరణించారని అనేకమంది గాయాలతో ప్రాణాలను కాపాడుకున్నారని, అనేకమంది తమ ఇండ్లను కుటుంబాలను కోల్పోయి నిరాశ్రయులై ఉన్నారని వారందరికీ అండగా నిలవాల్సిన అవసరం ప్రస్తుత సమయంలో ఉందన్నారు. వారిని ఆదుకునేందుకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ దేశవ్యాప్తంగా ఈనెల 4,5వ తేదీల్లో విరాళాల సేకరణ నిర్వహించాలని పిలుపుమేరకు ప్రజలను ఆదుకునేందుకు కేరళ రాష్ట్ర వామపక్ష ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తుందన్నారు, కష్ట కాలంలో ఉన్న కేరళ రాష్ట్రాన్ని బాధితకుటుంబాలను ఆదుకోవాల్సిన కేంద్రప్రభుత్వం రాజకీయాలు చేస్తుందని తెలిపారు.ఇప్పటికే అనేకమంది సినీనటులతో పాటు తమిళనాడు ప్రభుత్వం ముందుకొచ్చి విరాళాన్ని ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి బుగ్గ చంద్రమౌళి,సీపీఐ(ఎం) నాయకులు దొడ్డి భిక్షపతి, వద్దమాని వెంకటయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి,ఈర్ల రమేష్,మారబోయిన ముత్యాలు, వడ్లకొండ శంకరయ్య,బొడ్డు రాములు,వడ్డేమాన్ మధు,వేముల నాగరాజు, వరికుప్పలశంకరయ్య, వేములఅనిల్, వేముల నర్సింహ,వరికుప్పల బాబు,వేముల టెండూల్కర్,వేముల జ్యోతి బాబు,దయ్యాల నరసింహ,వనం యాదయ్య,దశరథ పాల్గొన్నారు.

దేవస్థానంలో అవినీతి అధికారి అవుట్

- ఎలక్ట్రిసిటీ ఈఈ రామారావును సస్పెండ్ చేసిన ఈవో

నవతెలంగాణ యాదగిరిగుట్ట

దేవస్థానంలో ఎప్పటినుండో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఈఈ రామారావు సస్పెండయ్యారు.ఆలయ నూతన నిర్మాణం నుండి ఆయనపై అవినీతి ఆరోపణలు వస్తూనే ఉన్నాయి.అవినితి ఆరోపణలపై ప్రస్తుత ఈవో భాస్కరరావు దృష్టి సారించి విచారణ చేపట్టారు.విచారణలో రామారావు అవినీతి భాగోతం మొత్తం బయటపడడంతో ఈఓ ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు.దీంతో పాటు అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని కూడా 12 మందిని ఆలయానికి సంబంధం లేకుండా నియమించుకోవడంతో వారిని కూడా దేవస్థానానికి సంబంధం లేనట్లు ఈవో ప్రకటించారు. ఇదిలాఉండగా రామారావు సస్పెండ్‌పై పట్టణంలోని అన్ని పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.దేవుని సొమ్ము రూ.కోట్లు కొల్లగొట్టాడని ఆయన ఆస్తులపై కూడా విచారణ జరగాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

నారా చంద్రబాబునాయుడు, మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జాతీయ రహదారిపై ఆదివారం టీడీపీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు తీర్పు అనుకూలంగా వచ్చినందుకు, దీనికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య మాటాడుతూ 1996లో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణకు నాంది పలకడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్, కార్యదర్శి సిలివేరు రాజు, మండల అధ్యక్షులు వర్కాల వెంకటేశంగౌడ్, నల్ల పర్వతాలుయాదవ్, బోసి నర్సింహ, గోశిక పాండు, తొర్పునూరి శ్రీను, రాములు, గణేశ్, సాయితేజ, వాసు, క్రాంతికుమార్ పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

2007-08 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన రామన్నపేట మండలకేంద్రంలోని విజ్ఞానవర్ధిని హైస్కూల్ పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం స్థానిక అమృతవనంలో ఆదివారం ఘనంగా ఉత్సాహంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. తరగతి గదుల్లో చేసిన అల్లరిని నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు గోటూరి వెంకట సురేష్, కరస్పాండెంట్ కొప్పుల యాదగిరిరెడ్డి, పోతరాజుశంకరయ్య, ఉపాధ్యాయులు బేతోజు సత్యనారాయణ శాస్త్రి, రఫీక్, రామచంద్రారెడ్డి, ఉయ్యాల భిక్షమయ్య పూర్వ విద్యార్థులు ఏ. ఆదిత్య మీర్జా సమీబేగ్, బుర్రి మహేష్, కే సైదులు, ఎం రాఘవేంద్ర, ఎస్ సైదులు, డి.ఉపేందర్, జీవీ శ్రీనివాస్, బి.లింగస్వామి, కే.స్వాతి, నిక్కత్, ఏ.మౌనిక, ఎల్.ఉష, పి.స్వప్న, ఎం.మమత, కే.మమత పాల్గొన్నారు.



మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పురపాలక సంఘంలో 25 సంవత్సరాల నుండి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయకృష్ణ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవనంలో మున్సిపల్ కార్మికుల సమావేశం సీఐటీయూ పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య అధ్యక్షతన నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చి 11 సంవత్సరాలైన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయలేదన్నారు.కార్మికులను మోసగించిన గత ప్రభుత్వాన్ని ఓడించి కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. అధికారం లోకి వచ్చిన తర్వాత మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టించుకునే వారే లేరని వారన్నారు. మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, నాయకులు పాలడుగు రవి,రామచందర్, యాదమ్మ, కొండల్, యాదగిరి,శాంతమ్మ వరమ్మ పాల్గొన్నారు.





పంచాయతీ కార్యదర్శికి ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపేముల గ్రామంలో ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదున్నరేండ్లుగా గ్రామ పంచాయతీకి సేవలందించి బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి ఎదుగాని ఉపేందర్‌ను, నూతనంగా పంచాయత్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన మిర్యాల లక్ష్మిని ఆదివారం శాలువా కప్పి ఆత్మీయ సత్కారం నిర్వహించారు.అనంతరం గ్రామంలో శ్రమదానం చేసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గంగుల సోమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికై మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని, గ్రామాన్ని అన్ని విధాలుగా ముందంజలో ఉండేలా అందరం కలిసి కృషి చేయాలని, అభివృద్ధిలో మా వంతు పాత్ర ఉంటుందన్నారు.యువత చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి, ఉపాధ్యక్షులు చల్ల ఆనంద్, గౌరవ సలహాదారులు నోములనర్సింహ, అదనపు కార్యదర్శి నాగటి స్వామి, నోముల అశోక్, బేతోజు రాణి, నాగటి మంగమ్మ, ముత్యాల నవ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చలమల గోవర్ధన్, నోముల ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం మరియు మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ఆనందోత్సవాల మధ్య, ఒకరికొకరు కలుసుకొని వాట్సాప్‌ల ద్వారా, మెసేజ్ ద్వారా, వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, పూర్వపు విద్యార్థులు, మహిళలు, యువకులు, వృద్ధులు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.తమ ప్రేమ, అభిమానం ,ఆప్యాయతలను చాటుకున్నారు. బ్యాడ్జీలు కట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్, బూడిద భిక్షమయ్యగౌడ్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఆలేరు ఎస్సై జి.వెంకటశ్రీనివాస్, పూర్వపు విద్యార్థులు 1992, 1993 సంవత్సరం బ్యాచ్,వ్యక్తిగతంగా వాట్సాప్‌ల ద్వారా తమ స్నేహితులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహం అన్నది ధనికులు, పేద తారతమ్యాలు చూడదన్నారు. గోలీలాటలు, కోతి కొమ్మ, చిర్రా గోనె, తొక్కుడు బిళ్ళ, చర్లలో బావులలో ఈదడం, పైలా పచ్చీస్, క్రీడలు కబడ్డీ, కోకో,వాలీబాల్ ,క్రికెట్ ఇతర ఆటలు ఎన్నో, ఎన్నెన్నో , చిన్ననాడు ఆడుకున్న సందర్భాలను గుర్తు చేసుకున్నారు, గత స్మృతులను నెమరు వేసుకున్నారు.ఆలేరు వాసవి పరపతి సంగమ్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే సందర్భంగా పద్మావతి ఫంక్షన్ హాల్ లో వాసవి పరపతి సంఘం సభ్యులు అందరూ కలిసి ఫ్రెండ్షిప్ డే కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ డే వేడుకలు ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 1992, 93 కి చెందిన పూర్వ విద్యార్థులు ఎలుగల కుమారస్వామి, పులగం భాస్కర్, బోబ్బారి మల్లేష్, లక్కాకుల సత్యం, ఉపేందర్ శర్మ,ఎలగందుల సత్యం, కే ఎల్ వై శ్రీకాంత్, అంబటి అశోక్,డబ్బా వెంకటేష్,పులగం రాజు, సునీల్, చింతల్ బస్తి శ్రీశైలం, పాషికంటి కృష్ణ, ఎస్ రవి, వీరేశం, పుండరీకం,గిరి మహేందర్, ఎండి సలీం, ఎండి అక్బర్, ఎండి అలీ,కాకతీయ శ్రీనివాస్, బొద్దుల శ్రీనివాస్, పాషికంటి ఉపేందర్, విజయ,చంద్రకళ, నుస్రత్ ,బాల, సంగమ్ అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్, కోశాధికారి కస్తూరి వెంకటేష్, ఉపాధ్యక్షులు సముద్రాల రవి జిలలు శ్రీను.సభ్యులు నాగబాండి నాగేందర్. బెలదే సంతోష్. కస్తూరి శ్రీను. బుక్కల శ్రీను.కొత్త విరేషం చందా నర్సింహులు. చాడ శేషణ స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆలేరులో..

భూధాన్‌పోచంపల్లి : బోధి ధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు యోగ సభ్యులంతా ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ డే తమ స్నేహితులు స్నేహ భావాన్ని చాటారు ఈ సందర్భంగా సంస్కృత్ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపి వాళ్ళ ఫ్రెండ్షిప్ సంబంధించిన జ్ఞాపకాలను ఒకరికొకరు నెమరేసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సీత భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచంలో నిస్వార్ధంగా ఉండేది ఒక స్నేహం మాత్రమే మనకు ఎలాంటి బంధం లేకున్నా ఫ్రెండ్షిప్ ఒక బంధం ఉండి జీవితాంతం మనతో ఉండేది ఒకటేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగా శిక్షకురాలు కొయ్యడ సంధ్యా కాశీనాథ్, సంస్థ ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ విడం రామనాథం, ప్రధాన కార్యదర్శి చింతకింది కిరణ్, సహాయకార్యదర్శి కేమవిష్ణుమూర్తి, కోశాధికారి కొండమడుగు మల్లేష్, సహాయ కోశాధికారి కడివేరు శేఖర్, కార్యనిర్వాక కార్యదర్శి చిలువేరు బాలరాజ్, ప్రచార కార్యదర్శి దోర్నాల రత్నం సహాయ ప్రచార కార్యదర్శి కొయ్యడా లింగస్వామి, గౌరవ సలహాదారులు వనం వెంకటేష్, సభ్యులు వీడంవిష్ణు, సిరిమల్లె పరమేష్,రాజశేఖర్,జగదీశ్, బాలరాజు, మునునూరుయాదగిరి, మునిరాజు, బామండ్ల రాజు, చీరాలలింగస్వామి, బాలాజీ, భాను పాల్గొన్నారు.



భూధాన్‌పోచంపల్లిలో...

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా మోత్కుపల్లి నవీన్ కుమార్ మాదిగ

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి నవీన్‌కుమార్ మాదిగను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా నియమిస్తూ ఆదివారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ నియామకపత్రం అంద జేశారు.ఈ సందర్భంగా మోత్కుపల్లి నవీన్‌మాదిగ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి, మండల అధ్యక్షుడిగా నియమించినందుకు మాదిగల సూర్యుడు మందకృష్ణ మాదిగకు, జిల్లా అధికారప్రతినిధి, సందెలశ్రీనివాస్‌మాదిగకు, జిల్లా నాయకులు, ఎర్రగుంట ప్రభాకర్ మాదిగకు, ఎంఈ ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇంజ మహేష్ మాదిగకు, ఎమ్మార్పీఎస్ జిల్లా, రాజాపేట మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



చాంద్‌ఖాన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు చాంద్‌ఖాన్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయ కులు కేక్‌కట్ చేసి శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంద్రసేనారెడ్డి, మహేందర్,రాజు, ఎండి.ఖాజా,లింగారెడ్డి, గణేష్,రవి, వినోద్, విజయ్ పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అన్నింటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. ఆదివారం భువనగిరిలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్‌బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆటో కార్మికులకు ఇస్తామన్న 12000 వెంటనే ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన వంట కార్మికులకు నెలకు రూ.10వేలు ఇవ్వాలని కోరారు.కాంటాక్ట్,అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి శ్రమదోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలకు నెలకు రూ.18 వేల వేతనం వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5లక్షలివ్వాలని కోరారు.కనీస వేతనచట్టాలను సవరించి పెరుగుతున్న ధరలకనుగుణంగా నుగుణంగా పెంచాలని కోరారు. కనీస వేతనాల బోర్డు ఏర్పాటు చేసి కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిం చాలని ప్రభుత్వానికి సూచించారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పిల్లిశంకర్, సహాయ కార్యదర్శులు గానబోయిన వెంకటేష్, సోమనసబిత పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రాజనాథపురం గ్రామం చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్లూరు శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నివాసంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలంఅధ్యక్షుడు మహేందర్‌గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెంటయ్యగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గాడిపల్లి శ్రవణ్‌కుమార్, బింగిరమేష్, బల్లయాదేశ్, కలకుట్ల సంపత్, కటకంగణేష్, బల్లమహేష్ చల్లూరుచిన్నపోచయ్య కిరణ్, భాను పాల్గొన్నారు.

సంగెం నుంచి చౌటుప్పల్ డబుల్ రోడ్డును వెంటనే నిర్మించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ నుంచి సంగెం వరకు హైవే రోడ్డు నిర్మించాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు చింతల సుదర్శన్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ఎలాంటి దృష్టి పెట్టడం లేదని పేర్కొన్నారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా చిన్నకొండూరు రోడ్డుకు డబుల్ రోడ్డు మారుస్తామని కొన్ని కోట్ల నిధులు కేటాయించడంతో పాటు భూమి పూజ కూడా చేసి పనులను ప్రారంభించలేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విస్తరణ పనుల శంకుస్థాపనలు చేసి కొబ్బరికాయలు కూడా కొట్టారు కానీ పనులు ప్రారంభం కాలేదన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల బతుకుల్లో వెలుగు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

మాదిగ సమాజం తరతరాలుగా సామాజిక ,ఆర్థిక, రాజకీయ ప్రగతికి దూరమై నలిగిపోయిన మాదిగ బతుకుల్లో వెలుగులు నింపేటట్లు సుప్రీంకోర్టు తీర్పు సమాజంలో మిగిలిపోతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్‌మాదిగ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని రహదారి బంగ్లాలో మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేసుకునేటట్లు రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదేశాలిస్తూ ఇచ్చిన తీర్పు హర్షం వ్యక్తం చేసుకునేటట్లు రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇస్తూ ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.ఈనెల 13 న భువనగిరి జిల్లాకేంద్రంలో మాదిగల విజయోత్సవ ర్యాలీ ఉంటుందని తెలిపారు. 30 ఏండ్ల ఉద్యమ ప్రస్థానంలో విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మొదటితరం నాయకులు బట్టు రామచంద్రయ్య, నాగారం అంజయ్య,బండారు రవి, వర్ధన్ మాదిగలు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, నాయకులు బర్రె సుదర్శన్, శివలింగం, దర్గాయిహరిప్రసాద్ కోళ్ల జహంగీర్, సిద్ధరాములు,మహేష్, కృష్ణ, జహంగీర్, శివశంకర్, స్వామి దేవేందర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-రాజపేట

రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద అదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు.800 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు.లింగయ్య సావిత్రిల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకస్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ఠ మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజగం శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, బెజగంసాయి, మార్త జగదీశ్వర్, బుడమ సత్యనారాయణ, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టిరాజు, పుల్లూరు శ్రీను, మాశెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సిములు, పులిగిల్ల శ్రీనివాసులు, బుడమ నవీన్, నిశాంత్, యశ్వంత్, రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతినెలా అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యమన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని ఎస్ఎస్ఏ ఉద్యోగులు అయన నివాసగృహంలో ఆదివారం కలిసి ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేసేలా కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ సమావేశాల ముందు తన దృష్టికి తీసుకొస్తే బాగుండేదని అసెంబ్లీలో ప్రస్తావించే వాడినన్నారు.ఎస్ఎస్ఏ తరపున ముఖ్యమంత్రికి విజ్ఞానపత్రం అందించాలని సూచించారు. సీఎం విదేశీ పర్యటనలో ఉన్నందున 15 రోజుల తర్వాత వస్తే మాట్లాడతానని చెప్పారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, సంజీవ, భిక్షపతి, వెంకటిరెడ్డి, అశోక్, శ్రీను, చందర్, పరుశరాములు, సృజన తదితరులు పాల్గొన్నారు.

విశ్వనాథంకు సన్మానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ఎస్సీ వసతిగృహంలో వార్డుగా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథంకు బీబీనగర్ వసతి గృహంకు బదిలీ అయ్యారు.ఈమేరకు ఆదివారం తెలంగాణ 4వ స్థాయి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండపల్లి సురేష్ ఆయనకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురెల్ల గిరి, జగన్, ఉమా, మహేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని వినాయక బంకేట్ హాల్లో ఆదివారం నేతాజీ విద్యానికేతన్ ఎస్ఎస్‌సి 1996-97 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి సత్తిరెడ్డి ,సురేష్ రెడ్డి వాసురెడ్డి, గోపాల్, లోకనాథం, నాగేశ్వరరావు, పూర్వ విద్యార్థులు మీలా రాజ్ కుమార్, కుశలవ రెడ్డి, వెంకన్న, ప్రశాంతి, వరలక్ష్మి మిస్కిన్, ఉపేందర్ పాల్గొన్నారు.

కఠినత్వమే కాదు.. మానవత్వము ఉంది

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పోలీసులు అంటే కఠినత్వమే కాదు.. మనవాత్వమూ ఉంటుంది అనడానికి ఈ చిత్రమే నిదర్శనం. నల్గొండ జిల్లా క్లాక్ టవర్ చౌరస్తాలో వృద్ధుడు రోడ్డు దాటే సమయానికి తన వెంట ఎవరూ లేకపోవడంతో ఇబ్బందిని గమనించిన ట్రాఫిక్ కానిస్టేబుల్ వాహనాలను నియంత్రిస్తూ వృద్ధున్ని రోడ్డు దాటిస్తున్న చిత్రం ఆదివారం నవతెలంగాణ న్యూస్ కెమెరాకు చిక్కింది.

దుర్భిక్ష ప్రాంతాలకు సాగునీరివ్వడంలో నిర్లక్ష్యం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

నల్లగొండ జిల్లాలో దుర్భిక్షానికి గురయ్యే మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడంలో పాలక పార్టీలు తీవ్ర నిర్లక్ష్యం చేశాయని ప్రాజెక్టుల డీపీఆర్‌ను ఆమోదించి నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరుతూ ఆగస్టు 9న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే సదస్సుకు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. అత్యధిక ఫ్లోరిన్ ఈ ప్రాంతంలోనే ఉన్నదని దీనివల్ల ప్రజల తీవ్రమైన అనారోగ్యాన్ని గురవుతున్నారని అన్నారు. సాగునీరు లేకపోవడం వలన భూములు బీడులుగా మారాయని తెలిపారు. కూలీలు, ప్రజలు గ్రామాలకు గ్రామాలు వలసలు పోయే పరిస్థితి దాపురించిందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం సాగునీరు అందించడానికి అవసరమైన డిండి ఎత్తిపోతల పథకాన్ని డీపీఆర్ ఆమోదించకపోవడం చాలా అన్యాయం అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జీవోఎంఎస్ నెంబర్ 105 ద్వారా డీపీఆర్ ను ఆమోదించారని కానీ 107 జీవో ద్వారా డిండి ఎతిపోతుల పథకం డీపీఆర్ ను ఆమోదించలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినప్పటికీ డిండి ప్రాజెక్టు విషయంలో దృష్టి సారించలేదని ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే డిపిఆర్ ను ఆమోదించి తగినన్ని నిధులు విడుదల చేసి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రాజెక్టుల పరిశీలన చేయడం జరిగిందని అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రాజెక్టుల మంత్రి ఉత్తమకుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించినట్లు తెలియజేశారు. ఈ ప్రాజెక్టుల పూర్తి కి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆగస్టు 9న శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే సదస్సుకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, మరిగూడ మండల కార్యదర్శి వేర్పుల యాదయ్య, నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, సీపీఐ(ఎం) నాయకులు బొట్టు శివకుమార్, మైల సత్తయ్య, కొమ్ము లక్ష్మయ్య, నీలకంతం రాములు, కొట్టం యాదయ్య, దామెర లక్ష్మి, మల్లేటి వెంకటయ్య పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేసిన వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ పార్టీ క్యాంపెనింగ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నకిరేకల్ పట్టణానికి చెందిన బొప్పని యాదగిరికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం తన నివాసంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. అంతకుముందు కట్టంగూరు మండలం నిదురూరు గ్రామానికి చెందిన పి నరసమ్మకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం రూ.1.50 లక్షలు ఎల్ఓసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశంకు సన్మానం..

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశమును ఎంఈఎఫ్, ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి లంకపల్లి నగేష్, నాయకులు బాకీ యాదగిరి, గట్టు మల్లయ్య, మామిడి శ్రీనివాస్, మామిడి లింగస్వామి, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాచర్ల సైదులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంలోని ఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 32 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో మిత్రులంతా ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. యోగ క్షేమాలతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి విషయాలను నెమరు వేసుకున్నారు. ముందుగా విద్య బోధించిన గురువులు వాకిటి ప్రతాప్‌రెడ్డి, పంతంగి రంగారావు, ప్రసాద్‌రావు, పాండురంగ విఠల్, ధనుంజయ, ఉడుగు ఊషయ్యలపై విద్యార్థులంతా పూలు చల్లుకుంటూ వేదికపైకి స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలు, మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. చనిపోయిన సహచర మిత్రులు, ఉపాధ్యాయులకు నివాళులర్పించారు. విద్యార్థులుగా మారిన స్నేహితులు సాయంత్రం వరకు ఆటపాటలతో సందడిచేశారు. సమ్మేళనాన్ని అత్యంత ఘనంగా చేపట్టిన నిర్వాహక సభ్యులను సైతం సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



కనగల్ మండలంలోని ధర్వేశిపురం గ్రామంలోని పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం 1991-1992 బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, ప్రజానాట్యమండలి జిల్లా సెక్రెటరీ సభ్యులు రాయల యాదగిరి, సీపీఐ(ఎం)షాబుల్లాపురం గ్రామశాఖ కార్యదర్శి సురవరం కాశయ్య, ఉపాధ్యాయులు సభియాభేగం, ఆమంచి విజయ్‌కుమార్, నక్కల విజయ్‌కుమార్, బూర్గు వెంకటేశ్వర్లు కారింగు సత్యనారాయణ, మహేశ్వరం శ్రీను, గోగు యాదగిరి, గాజుల బాలస్వామి పాల్గొన్నారు.

హజ్ యాత్రికుల కోసం ట్రావెల్ బ్రాంచ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

హజ్ యాత్రికుల కోసం నల్లగొండ పట్టణంలో మదీనా మసీదు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ అజీత్ ట్రావెల్స్ పాయింట్‌ను ఆదివారం నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే హజ్ యాత్ర(మక్కా) వెళ్లడానికి నల్గొండ పట్టణంలో బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆల్ అజీజ్ ట్రావెల్స్ పాయింట్ ప్రోప్రైటర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నల్గొండలో ఏర్పాటు చేసిన బ్రాంచ్ ద్వారా హజ్ యాత్రికులను తీసుకువెళ్లి మళ్లీ తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద సయ్యద్ హెహసానుద్దీన్, డాక్టర్ ఏ.ఏ ఖాన్, టిపిసిసి డెలిగేట్స్ సయ్యద్ హుస్సేన్, ఉస్మాన్ గని, కౌన్సిలర్లు ఆమేర్, సమద్, ఇబ్రహీం పాల్గొన్నారు.

పాలస్తీనపై దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-నార్కట్ పల్లి

పాలస్తీనపై జరుగుతున్న ఇజ్రాయిల్ దాడులను అరికట్టాలి అని మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గడిచిన పది నెలల్లో సామ్రాజ్యవాద అమెరికా దన్నుతో ఇజ్రాయిల్ నరమేధం సాగిస్తుందన్నారు. యుద్ధం ఇలాగే సాగితే మూడో ప్రపంచ యుద్ధం వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి శాఖ కార్యదర్శి దండు నాగరాజు సైదులు శ్రీను సత్యనారాయణ పాల్గొన్నారు.

వన మహోత్సవంలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

వన మహోత్సవ కార్యక్రమంలో వ్యాపార వాణిజ్య సంఘాలు,విద్యావేత్తలు భాగస్వాములు కావాలని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. 'నేను నా మిర్యాలగూడ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం పర్యావరణ పరిరక్షణ కోసం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 వేల మొక్కల పెంపకం వైష్ణవిఫుడ్ ప్రొడక్ట్స్ 250 మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కర్నాటి ప్రభాకర్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గౌరుశ్రీనివాస్, బోగవల్లి వెంకటరమణ చౌదరి, మిల్లర్స్ పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో హోటల్ వ్యాపారులకు వెసులుబాటు కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని వ్యాపారస్తులకు రాత్రివేళల్లో రెండు గంటలపాటు వెసులుబాటు కల్పించాలని పలువురు వ్యాపారులు ఆదివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడారు.మిర్యాలగూడ పట్టణంలోని ఆయావీధులలో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఫుడ్‌కోర్టులు 100 కు పైగా ఉన్నాయని తెలిపారు. సుమారు 2 వేల మంది ఉపాధి పొందుతున్నారని, హోటల్‌కు రాత్రి 10 గంటల తర్వాతనే గిరాకీ ఉంటుందని, జిల్లాలో ఎక్కడలేని విధంగా మిర్యాలగూడ పట్టణంలో రాత్రి పదిన్నర గంటల తర్వాత హోటళ్లు మూసివేయాలని పోలీసులు ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. గిరాకీ కోసం తయారు చేసుకున్న ఆహార పదార్థాలు అమ్ముడుపోక వృథా చేయాల్సి వస్తుందన్నారు. పట్టణంలో, బైపాస్ రోడ్డు వెంట హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ఫుడ్ కోర్టులకు రాత్రి వేళలో 12 గంటల వరకు తెరిచి ఉంచుకునేలా వెసులుబాటు కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మోసిన్, జలగం వసంత్, వి.మధు, కె.పాపయ్య, చింటూ యాదవ్ ,రుకేశ్, సుబ్రహ్మణ్యం, అశోక్, సతీష్, బాబా, ముత్తూజ ఉన్నారు.

బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా గంగాధర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలానికి చెందిన ఎర్రబెల్లి గంగాధర్‌ని నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి గంగాధర్ మాట్లాడుతూ బీసీ యువజన సంఘంలో నాలుగేండ్లుగా ఉద్యమాలు చేస్తూ అనేక పోరాటాలు చేసిందన్నారు. బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ఉద్యమాన్ని కొనసాగిస్తానన్నారు.

నేడు సాగర్ గేట్లు ఎత్తివేత

దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నాగార్జునసాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యంతో నిండే అవకాశం ఉన్నందున నేడు ఉదయం 8 గంటలకు నాగర్జున సాగర్ ప్రాజెక్టు రేడియల్ క్రస్ట్ గేట్లను ఎత్తనున్నారని దిగువ భాగంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదివారం ఒక ప్రకటన కోరారు. ప్రజలెవరూ నదిలోకి స్నానానికి వెళ్లవద్దని, యువకులు ఈత కొట్టేందుకు నదిలోకి వెళ్లవద్దని, అదేవిధంగా పశువులు, మేకలు, గేదలు వంటి వాటిని నదిలోకి తీసుకువెళ్ల వద్దని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద కొనసాగుతున్నదని, ఏ సమయంలోనైనా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ రిజర్వాయర్ పూర్తి నీటి నిలువ సామర్థ్యానికి చేరుకుంటుందని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 312.505 టీఎంసీలకు గాను ఇప్పటివరకు 266.358 టీఎంసీల సామర్థ్యానికి చేరిందని తెలిపారు. అంతేకాక శ్రీశైలం సాగర్ ప్రాజెక్టు నుండి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకుని నీటి విడుదల ఉంటుందని తెలిపారు. ఆస్తి, ప్రాణ నష్టం వంటివి జరగకుండా సంబంధిత మండలాల, గ్రామాల అధికారులందరూ చర్యలు తీసుకోవాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

బుల్లి బైక్‌పై ఆకర్షణీయంగా మంత్రి కోమటిరెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రంలో గడచిన రెండు రోజులుగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. పాగింగ్ కోసం తయారుచేసిన బుల్లి బైకును స్వయంగా నడిపి కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. వర్షాకాలం కావడంతో దోమలబెడద పెరిగింది. దీంతో నిత్యం ప్రజలు దోమలు మందు కొట్టించాలని స్థానిక కౌన్సిలర్లను కోరుతున్నారు. ఉన్నంతలో ప్రయత్నం చేసినా అనుకున్నంత దోమల బెడద తగ్గడం లేదనుకున్న 19వ వార్డు కౌన్సిలర్ కుమారుడు గోగుల గణేష్, వార్డులోని యువకులు కలిసి ఏకంగా దోమల నివారణ కోసం అనువుగా ఉండే ఫాగింగ్ మిషన్ తో కూడిన బుల్లి బైకును రెడీ చేశారు. తమ అభిమాన నాయకుడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ పర్యటనలో ఉండటంతో మంత్రి చేతుల మీదుగా ప్రారంభం చేయించాలని గణేష్, వార్డు యువకులంతా మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చి మంత్రికి విషయం వివరించారు. దీంతో మంత్రి ఆదివారం ఫాగింగ్ బైక్ ప్రారంభించారు. కాంగ్రెస్ కార్య కర్తల చొరవను చూసి సంతోషం వ్యక్తం చేసిన మంత్రి స్వయంగా ఈ బుల్లి బైకును నడిపి కార్యకర్తల్లో, వార్డు ప్రజల్లో జోష్ ను నింపారు. అంతేకాదు, ఇంత మంచి ఆలోచన చేసిన గణేష్ తో పాటు కార్యకర్తల ను ప్రత్యేకంగా అభినందించారు.స్వయంగా మంత్రే బుల్లిబైక్ నడుపుతూ గల్లీ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఇప్పుడు ఈ బుల్లి ఫాగింగ్ బైక్ నల్గొండలో స్పెషల్ అట్రాక్షన్ గా మారింది.

ప్రజాప్రభుత్వంలో ఉపాధ్యాయులకు గౌరవం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రజాప్రభుత్వంలో ఉపాధ్యాయులకు గౌరవం దక్కిందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక లక్ష్మీ గార్డెన్స్‌లో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల పదోన్నతి పొందిన గిరిజన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆత్మీయ సత్కార సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ సమస్యలు పట్టించు కోలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు గౌరవం దక్కేలా పదోన్నతులు కల్పించి మాట నిలబెట్టుకున్నారు అదేవిధంగా అధికారంలో ఉన్న మా ప్రభుత్వానికి దాదాపు 25 నియోజకవర్గాలలో గిరిజనులు ఐక్యతతో కాంగ్రెస్ పార్టీకు ఓటు వేసి అధికారంలో తీసుకొచ్చినారన్నారు. టీపీసీసీ ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు గ్రామాలలో ఉన్న ప్రజలకు చైతన్యం కల్పిస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ఉపాధ్యాయులకు దక్కాల్సిన ఎంఈఓ లు డిప్యూటీఈవోలు డైట్ లెక్చరర్లు తదితర పదోన్నతుల విషయంలో ప్రభుత్వం త్వరలోనే సానుకూల ప్రకటన ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీజీఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గోవిందనాయక్, మోతిలాల్‌నాయక్,డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు భేరావత్ స్త్రైలాబ్‌నాయక్,మండల విద్యాధికారి బాలాజీ నాయక్, బాలునాయక్, చత్రునాయక్, నాగేశ్వర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణ కాంత్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి నాయక్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగ్యానాయక్, వెంకన్ననాయక్, రవినాయక్, భీమ్లానాయక్, గోపినాయక్, చందర్‌నాయక్ పాల్గొన్నారు.

కరాటేతో మానసికోల్లాసం

- కరాటే డైరెక్టర్ గుర్రం ప్రమోద్‌కుమార్

నవతెలంగాణ-చౌటుప్పల్



కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని 1992 బ్యాచ్ కరాటే డైరెక్టర్ గుర్రం ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని విశాలభారతి హైస్కూల్ ప్రాంగంలో షికోకాయ్ కరాటే ఇంటర్నేషనల్ ఇండియా ఆధ్వర్యంలో 25 మంది విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ దేహ దారుఢ్యాన్ని పెంపొందించడానికి, ఉదయాన్నే కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు డి విటమిన్ ఉత్పత్తి అవుతుందన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల అన్ని రంగాల్లో రాణించడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ కీర్తి పురస్కార్ గ్రహీత అనుముల శ్రీనివాస్, విశాల భారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ కోడెల అంజనేయులు, కోచ్ తాటి చంద్రమౌళి, సీనియర్ మాస్టర్స్ అర్జున్, కిరణ్, నరేశ్, గిరి, జగన్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్, చార్టులు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

ఆసరా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని పిట్టంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలు చార్టులతో పాటు నోట్ బుక్స్ పెన్నులు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మర్చిపోయిన కీలక పదాలను, అక్షరాలను గుర్తుకుతె చ్చుకునేందుకు ఇలాంటి బోధనోపకరణ చార్టులు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడి ప్రేమ్ కుమార్, రూపని నాగరాజు, రాజు, ప్రవీణ్ కళ్యాణ్, సంతోష, సంధ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ పటిష్టతకు కృషి

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడు బోడ స్వామి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ ఎస్సీ సెల్ పటిష్టత కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడు బోడ స్వామి అన్నారు. నూతన ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన బోడ స్వామిని ఆదివారం నల్గొండ పట్టణంలోని జడ్పీ అతిథిగృహ ఆవరణలో పలువురు కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ పాత కమిటీలన్నింటిని రద్దు చేయడం జరిగిందని, త్వరలోనే పూర్తిస్థాయి జిల్లా కమిటీని, మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎస్సీ సెల్ చైర్మన్ గా తన నియామకానికి సహకరించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ నగరి గారి ప్రీతం, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో పాటు ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరిక హరిప్రసాద్, బోడ ప్రభాకర్, పెరిక అంజయ్య, ఇరుగు మధు, కురుపాటి గణేష్, పెరిక మహేష్, మేడి శ్రీను, కుడుతాల నాగరాజు, చిరుమర్తి శ్రీను, పల్లా రవితేజ తదితరులు పాల్గొన్నారు.


పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలోని పెరిక సంఘం భవనంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పెరిక సంఘం గ్రామస్థాయి నుండి బలోపేతం కావాలని రాష్ట్ర నాయకత్వం పెరిక కులస్తుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. అనంతరం పెరిక హాస్టల్, పెరిక కళ్యాణమండపం నూతన కమిటీ ఎన్నిక కొరకు చర్చించారు. వచ్చే నెల 8వ తారీఖున కొత్త కమిటీని ఎన్నుకుంటామని అప్పటివరకు పాత కమిటీ కొనసాగుతుందని తెలిపారు. అనంతరం పెరిక కళ్యాణమండపం నిర్మాణానికి ముఖ్యపాత్ర పోషించిన మహాదాత తిపిరిశెట్టి సూరయ్య మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, కందుల కోటేశ్వరరావు, వనపర్తి లక్ష్మీనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు, సుంకరి అజయ్ కుమార్, పుల్లారి అచ్చయ్య, రామినేని శ్రీనివాస్, హుస్నాబాద, రాజేష్ బొలిశెట్టి కృష్ణయ్య, పత్తిపాక జనార్దన్, తోగరు రమేష్, రామినేని సత్యనారాయణ, కీతా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా టీటీఎస్ సీపీఎస్ఈయూ చేయూత

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఇటీవల గుండెపోటుతో మరణించిన రిటైర్డ్ సీపీఎస్ ఒకేషనల్ టీచర్ ఎద్దు ఉపేంద్రం కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సేకరించిన రూ.3లక్షల ఆర్థికసాయాన్ని ఆదివారం స్థానిక ఎంవీఆర్ గార్డెన్‌లో అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు అంశం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సుముఖంగా ఉందని, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నూతన పెన్షన్ విధానం వల్ల రిటైర్మెంట్ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పాత పెన్షన్ పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రఅధ్యక్షులు స్థితప్రజ్ఞ నూతన పెన్షన్ పథకం అమలు చేసిన1 సెప్టెంబర్ 2004 నుండి ఇప్పటి వరకు ఎంతో మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు మరణించారన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ బహిరంగ సభలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్,హిమాచల్ ప్రదేశ్‌లలో మా పార్టీ ఏ విధంగా సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించినదో అదే మాదిరి తెలంగాణలో కూడా నూతన పెన్షన్ స్కీంను రద్దు చేసి రద్దు చేసి పాత పెన్షన్ ను తిరిగి ప్రవేశ పెడతామని స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ఇచ్చిన మాట ప్రకారం అతి త్వరలో సీపీఎస్ రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులు పాత పెన్షన్ పునరుద్ధరణ శుభవార్త వింటారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఈడిగె నరేష్ గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, ఉపాధ్యక్షులు సురేందర్‌సింగ్‌ఠాగూర్, జిల్లా అధ్యక్షులు శిరందాసు రామదాసు,విజయ్,పంకజ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొరివి కృష్ణ, ఫారూఖ్, బాలునాయక్ పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల కోసమే నైపుణ్యాభివృద్ధి సంస్థ

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకుగాను నల్గొండ జిల్లా కేంద్రంలో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను నిర్మిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నల్గొండలోని తన క్యాంపు కార్యాలయం సమీపంలో ఉన్న మున్సిపల్ పార్కులో న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 30 మంది మహిళలకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యాక్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ రకాల శిక్షణలను ఇవ్వడం జరుగుతున్నదని, ప్రత్యేకించి టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు వారి కాళ్ళ పై వారు నిలబడేలా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాక్ నల్గొండ కేంద్రం ఇంచార్జి అశోక్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఒ రవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, అలియాస్ చింతపండు నవీన్ కుమార్‌ను హైదరాబాదులో ఆదివారం తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలు పొందిన ఆయన్ను ఆత్మీయంగా సత్కరిస్తూ, మెమెంటో అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, సంఘం రాష్ట్ర, జిల్లాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కోల్డ్ చాంబర్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్ స్మశాన వాటికలో కోల్డ్ ఛాంబర్ నిర్మాణంకు ఎమ్మెల్యే మొత్తం పద్మావతిరెడ్డి శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు ,కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కులగణన చేపట్టిన తర్వాతే ఎస్సీ వర్గీకరణ నిర్వహించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కులగణన చేపట్టిన తర్వాతనే ఎస్సీ వర్గీకరణ నిర్వహించాలని, వెనుకబడిన ఉపకులాల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బందెల విష్ణుమూర్తి (మాదాసికురువ) అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో అదివారం సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్ల ప్రక్రియ తో 57 ఉపకలాలు పకులాలకి ఎలాంటి లబ్ధి చేకూరా లేదని అన్నారు. ఎస్సీ జాబితాలో ఉన్న కులాలకు ఆర్డీవో, కలెక్టర్ ద్వారా కాకుండా తాసిల్దార్ ద్వారానే కుల ధ్రువీకరణ పత్రం అందేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సంయుక్త కార్యదర్శి బెదరకోట దుర్గేష్, నియోజకవర్గ కన్వీనర్ దర్శనం శ్రీను, చంద్రగిరి, మస్తాను, దర్శనం, లింగం, రమేషు, అలివేలు, అశోకు తదితరులు పాల్గొన్నారు.



'అమరవీరుల త్యాగాలతో ఎర్రజెండా పునీతం'

నవతెలంగాణ-మఠంపల్లి

అమరవీరుల త్యాగాలతో ఎర్రజెండా పునీతమైనదని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఐ మండలస్థాయి విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 8 నెలలే అయినప్పటికీ జిల్లాకు చెందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు, సిపిఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య, పుట్టూరు కోటిరెడ్డి, దాశరధి రామకృష్ణ, ఎస్కే చాంద్, అమరారపు వెంకటయ్య, అమరారపు సైదులు, ఆలీబాబా, సంధిగళ్ళ చిన్న జాన్, సంధిగళ్ళ పెద్ద జాన్,షేక్ ఖాజాఅమరారపు మట్టయ్య పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొన్న రాజుకు సన్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగను బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వచ్చిపాల రామకృష్ణ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్‌లు విద్యార్థి నేతలు ఆదివారం పట్టణంలోని వ్యవసాయమార్కెట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బచ్చలకూరి వెంకన్న, మండల ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ పిడమర్తి పెద వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, బీసీ సంఘం నాయకులు దొంతగాని నాగేశ్వరావు గౌడ్, సురగాని పరశురాం, రాజుల మని తేజ, లిక్కి ఉపేందర్, పోలంపల్లి పండు పాల్గొన్నారు.

కాలువ నిండుగా.. సాగు మెండుగా...!

- ఆలస్యమైనా జోరందుకున్న వరినాట్లు
- ఎడమ, కాలువ, వరద కాలువకు నిండుగా నీళ్లు
- కాలువల్లో తొలగించని బండరాళ్లు, కంప చెట్లు
- చివరికి నీళ్లు అందాలని అన్నదాతల విన్నపం

వానాకాలం సాగుకు ముందు ఆశించిన వర్షాలు కురవక అన్నదాతల్లో ఆందోళన వ్యక్తమైంది. వరినార్లు ముదిరిపోతున్న సమయంలో రెండేండ్ల తర్వాత నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువకు,వరద కాలువ ద్వారా నీటిని ఎత్తి పోస్తుండగా రైతులు మురిసిపోతున్నారు.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ జాలాశయాలు పూర్తి స్థాయికి చేరుకొని నీటితో కళకళలాడుతున్నాయి.దీంతో సాగర్ ఎడమ, కుడి, వరద కాలువలకు నీటిని తరలిస్తున్నారు.

నవతెలంగాణ-పెద్దవూర

ఎంత మార్పు...

గత 10 రోజుల కిందటి వరకు వెలవెలపోయిన ప్రాజెక్టులు నిండు కుండలా తలపిస్తున్నాయి.కాలువలో నీటి ప్రవాహంతో సమీపంలోని వ్యవసాయ బావులు, బోరుబావుల్లో నీటి ఊటలు పెరిగాయి. చెరువులు, కుంటల్లోకి వరద కాలువ తూముల ద్వారా నీటిని తరలించేదంకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.జిల్లాలోని పెద్దవూర, అనుముల, గుర్రంపూడు, నకిరేకల్, నల్గొండ జిల్లాలోని వివిధ గ్రామాల పొడవునా వరద కాలువ ఉండగా వేలాది రూపాయలు వెచ్చించిన రైతులు మోటారు పంపుసెట్లు, పైపులైన్లు వేసుకున్నారు. వర్షాకాలంలోనూ వేసవి తలపించడంతో రైతులు వ్యయప్రయాసలకోర్చి జేసీబీ యంత్రాలతో వరద కాలువలో గుంతలు తవ్వుకొని నష్టపోయారు. ఇటీవల కురిసిన వర్షాలతో ప్రాజెక్టులు నిండడంతో పంటల సాగు ఊపందుకుంది.ఈ సారీపూర్తి స్తాయిలో పంటల సాగు పూర్తి విస్తీర్ణానికి చేరుకుంటుందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించడంతో ఈసారి రైతులు స్వల్పకాలిక వరి పంటలు వేస్తున్నారు. మధ్యకాలిక వరి రకాలు ఆగస్టు 20లోపు సాగు చేసేందుకు అవకాశం ఉండగా రైతులు పొలం మడులను సిద్ధం చేసుకుంటున్నారు.

సాగర్ ఆయకట్టు..

సాగర్ ఆయకట్టు కింద ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో 5 జిల్లాల్లోమొత్తం 22,35,910 ఎకరాల ఆయకట్టు ఉంది, కుడికాలువ కింద గుంటూరు జిల్లా 6,68,230,ప్రకాశం జిల్లా 4,43,180,మొత్తం 11,11,40ఎకరాలు, తెలంగాణలో ఎడమకాలవ కింద నల్గొండ జిల్లా 3,72,970,ఖమ్మం జిల్లా 3,46,769,కృష్ణా జిల్లా 4,04,760,మొత్తం 11,24,500ఎకరాలుఆయకట్టు వుంది.నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువకింద3 లక్షలా 54 వేల 274 ఎకరాల్లో పంటలు సాగవుతాయి. ఇందులో ఏటా ప్రధానంగా వరిపంట సాగవుతుంది. మొత్తం ఆయకట్టులో దాదాపు 80 శాతం ఆయకట్టు వరకు పూర్తిగా సాగర్ జలాలపైనే ఆధారపడి పంటలు సాగవుతాయి. మరో 20 శాతం మేర పంటలు బోర్లు, బావుల జలాలపై ఆధారపడి రైతులు



పంటలు సాగు చేస్తారు.ప్రతి సీజన్‌లోనూ సాగర్ ఆయకట్టులో పంటల సాగుకు కనీసం 28 నుంచి 32 టీఎంసీల నీటి అవసరం ఉంటుంది.

వరద కాలువకింద

వరద కాలువ 85 కిలోమీటర్లు, 36 డిస్ట్రిబ్యూటరీ కాలువలు వున్నాయి.వీటి పరిధిలో 80 వేల ఎకరాలకు సాగునీళ్ల అందించే విదంగా మరియు 200 చెరువులను నింపడం, 250 గ్రామాలకు తాగునీళ్ల అందుతున్నాయి. ఇంత ప్రాముఖ్యత వున్న ఈ మెయిన్ వరద కాలువల, డిస్ట్రిబ్యూటరీలు అస్తవ్యస్తంగా వున్నాయి. కంప చెట్లు, బండరాళ్లతో నిండి వుంది. ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మత్తులు చేయలేదు. వేసవిలో కాలువల స్థితిగతులను పరిశీలించి మరమ్మత్తులు చేయించాల్సిన అధికారులు నీళ్ల విడుదల చేసే వరకు కూడా ఎలాంటి చర్యలు చేపట్టిన పాపాన పోలేదని రైతులు ఆరోపిస్తున్నారు.డిస్ట్రిబ్యూటరీ కాలువల్లో చెట్లు బండరాళ్లు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంలా వున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నీటిని విడుదల చేసిన ప్రభుత్వం చివరి వరకు నీళ్లఅందుతాయా అనేది పెద్ద సమస్యగా మారింది.ఇప్పటికైన కాలువల్లో నీళ్లకు ఎలాంటి అడ్డంకి లేకుండా సూసి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

కాలువల్లో కంపెచెట్ల, బండరాళ్ల తొలగించాలి

రైతు..తుంగతుర్తి-ఊరుమాది శ్రీనివాస్‌రెడ్డి

ప్రాజెక్టులు నిండాయి చాలా సంతోషంగా వుంది. వరద కాలువలు నీళ్ళు కూడా వదిలారు.వరద కానీ వరద కాలువల్లో బండరాళ్ళ, కంప చెట్లు తొలగించలేదు. చివరికి నీళ్ల అందుతాయా? లేదాసమస్య రైతులను వెంటాడుతుంది.సంభందిత అధికారులు నీటి విడుదలకు ముందే బండ రాళ్ళ ,కంపచెట్లు తొలగిస్తే రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండకపోయేది.



సందీప్ మృతి మీడియా రంగానికి తీరని లోటు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నాంపల్లి సందీప్ మృతి మీడియా రంగానికి తీరని లోటు అని జర్నలిస్ట్ యూనియన్ నాయకులు వజ్జే వీరయ్య, ఐయితబోయిన రాంబాబు గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రాపోలు గుడి వద్ద సందీప్ నివాసానికి వెళ్లి ఫిక్స్ డిపాజిట్ బాండ్ ను ఆయన సతీమణికి అందజేసి నివాళులర్పించి మాట్లాడారు. అతి చిన్న వయసులోనే నాంపల్లి సందీప్ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, ఇటీవల జర్నలిస్టు మిత్రుడు రమణ చనిపోతే ఆయన కుటుంబానికి జర్నలిస్టు మిత్రులు యూనియన్లకు అతీతంగా లక్ష రూపాయలు అందజేశామని, అదేవిధంగా సందీప్ కుటుంబానికి కూడా 65 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ బాండ్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి జానయ్య, ఊట్కూరు రవీందర్,బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ్, చల్లా రామారావు,ఎరుకల సైదుల గౌడ్, ఉయ్యాల నరసయ్య గౌడ్, గుడిపూరి రామకృష్ణ గౌడ్, వేల్పుల ప్రవీణ్, తండ నాగేందర్ గౌడ్, బచ్చు పురుషోత్తం, నాయిని రమేష్ పాల్గొన్నారు.



పూర్వ ప్రెసిడెంట్లకు సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట

వాసవి కపుల్స్ క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ బుద్ధ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి కపుల్స్ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ లను ఘనంగా సన్మానించారు. పూర్వ ప్రెసిడెంట్‌లు గుడుగుంట్ల విద్యాసాగర్, మిట్టపల్లి రమేష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, తొనుకునూరి సంతోష్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్ధ శ్రీనివాస్ గుప్త మాట్లాడారు. గత ఎనిమిది నెలల నుండి సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద ప్రతి రోజు ఉదయం రోగులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వారి తండ్రి జ్ఞాపకార్థం గత ఎనిమిది నెలల నుండి ప్రతి నెల అమావాస్య రోజున అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ ట్రెజరర్ కలకోట లక్ష్మయ్య, క్యాబినెట్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్, కపుల్స్ క్లబ్ సెక్రటరీ పోలిశెట్టి ఉమేష్, ట్రెజరర్ బుద్ధ భాను తేజ పాల్గొన్నారు.



స్నేహితుల దినోత్సవం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1995- 96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం ఆదివారం హైదరాబాదులో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. నాగోల్ స్పోర్ట్స్ అకాడమీలో ఆ బ్యాచ్‌కు చెందిన సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు కలిసి ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థి దశలో తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు.95-96 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు చేపడుతున్న కార్యక్రమాల పట్ల రాజపేట మండలానికి, వారు చదువుకున్న రాజపేట ఉన్నత పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

7న చేనేత వాక్ ర్యాలీ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని ఉదయం 9:30 గంటలకు రాయగిరి క్రాస్ రోడ్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు చేనేత వాక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7వ తేదీన ఉదయం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం మందిరంలో చేనేత కార్మికులకు సన్మానోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, చేనేత సొసైటీల ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

జిల్లాలోని కొండమల్లేపల్లి మండలం కొత్త బావి గ్రామానికి చెందిన దోమల సత్తయ్య, పద్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ముగ్గురు ఆడపిల్లలు. ఆ కుటుంబానికి నకిరేకల్ లిటిల్ సోల్జర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద కూతురు పార్వతమ్మను హైదరాబాద్ కొత్తపేటలో కలిసి ఆమెకు రూ.15000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేష్, బండారి రాజు, కాసర్ల నరేష్, బోడకుంటి శ్రీనివాస్, రవ్వ వెంకటేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చిట్యాల

మండల పరిధిలోని వట్టిమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నార్కట్పల్లి మండలంలోని వివేరా హెూటల్లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థి దశలోని మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నర్రా సురేందర్ రెడ్డి, బుర్గు వెంకన్న, మేడి శంకర్, గోపాల్‌రెడ్డి, మేడి నర్సింహ్మా, వసంత, జయామ్మ పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి చిరుమర్తి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలం నర్సింహ్మపురం గ్రామానికి చెందిన చిట్టిమళ్ల రామలింగయ్య తండ్రి చిట్టిమల్ల బిక్షమయ్య అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం పరామర్శించారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని, తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆయన నివాసం వద్ద శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంసెబ్లీ సమావేశాల సమయంలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ కి 50 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు, 100 కోట్లను పరిషత్‌కి ఇవ్వాలంటు, ఉమ్మడి తెలంగాణ జిల్లాలలో ప్రతి జిల్లాలలో బ్రాహ్మణ భవనం నిర్మించాలని, దేవాలయాలను అభివృద్ధి చేస్తు అర్చకులకు సకాలంలో జీతభత్యాలు ఇస్తు వారికి ప్రభుత్వం చేదోడు వాదోడుగా ఉండాలంటు బీర్ల ఐలయ్య దృష్టికి తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సభ్యులు తీసుకువచ్చారు. సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వోతుక్కూరి రాము మాట్లాడారు. క్రమశిక్షణ కమిటీ చేర్మేన్ నమిలికొండ కిరణ్ కుమార్, పరిషత్‌కి త్వరితగతిన కమిటీని నియమించాలని కోరారు. ఆలేర్ మాజీ సర్పంచ్ బ్రాహ్మణబందు ఆకవరం మోహన్ రావు మాట్లాడుతూ శాసనసభ్యులు బిర్ల ఐలయ్య బ్రాహ్మణపక్షపాతి అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం క్రమశిక్షణ కమిటీ చేర్మేన్ నమిలికొండ కిరణ్, ఆలేరు మాజీ సర్పంచ్ మోహన్ రావు , హుజురాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గ్రేటర్ వరంగల్ కోషాధికారి విష్ణుదాసు, వంశీధర్ రావు, శేషగిరి రావు తదితరులు పాల్గోన్నారు.



స్వామి వివేకానంద సాహిత్యం పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, యువతకు 'స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద జీవితం సందేశం' అనే సాహిత్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ స్వామి వివేకానంద జీవితం సందేశం పుస్తకాన్ని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం వెంకటేష్, యాట మహేందర్, నల్ల ఉదయ్ కిరణ్, నల్ల భూమిక, కాకులారం రాణాప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం ఆలేర్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహనా సదస్సు ఎస్సై జి.వెంకటశ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటి వ్యక్తులైన ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు.అనుమానితులు సంచరించినట్టయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.మత్తుపదార్థాలకు బానిసలు కావద్దని యువతను కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానికులు, ఆర్టీసీ ప్రయాణికులు,తదితరులు పాల్గొన్నారు.



ప్రజాపాలనలో ప్రజల చెంతకు అభివృద్ధి ఫలాలు

నవతెలంగాణ-ఆలేరుటౌను

ప్రజాపాలనలో ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ప్రజల చెంతకు చేరుతున్నాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కే వెంకటరాజు అన్నారు.ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామంలో ఆదివారం మాటూరి మల్లేష్, కర్రే మణికంఠ, కడకంచి మహేష్, మోటే మహేష్,నోముల మమతలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఉట్కూరి సురేష్, మందనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, కడకంచి రాజు, కడకంచి సోములు, కడకంచి వెంకటేష్, కుర్రి నరేందర్, గణేష్, నవీన్, కర్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



యానాల మల్లారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

యానాల మల్లారెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని గంట నాగయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, రైతు-కూలీ సంఘం వ్యవస్థాపకుడు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు, పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పిడిఎస్‌యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పార్టీ టౌన్ నాయకులు పెద్దింటి అశోక్ రెడ్డి, భీంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : యానాల మల్లారెడ్డి ఆశయాలను కొనసాగించాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆయన 22వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు సంపేట కాశయ్య సంపేట కృష్ణమూర్తి తడకమళ్ళ సంజీవ యానాల సుధాకర్‌రెడ్డి నాతి ఉప్పలయ్య పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.


సూర్యాపేటలో..